మీ గళం.. మా కలం...!

# నమస్తే హైదరాబాద్

NAMASTHE HYDERABAD

తెలుగు దిన పత్రిక

RNI No: APTEL/2012/45237

| రంగారెడ్డి Rangareddy | మంగళవారం 27-10-2026 TUESDAY 27-10-2026 | సంపుటి: 15 Volume: 15 | సంచిక: 137 Issue : 137 | పేజీలు : 8 Page's: 8 | వెల: 3/- Rs: 3/- |
|---|---|---|---|---|---|


**మంచిమాట**

అకారణంగా ఒక వ్యక్తి నీ మీద ప్రేమ చూపుతున్నాడంటే- అతను నిన్ను మోసం చేసి ఉంటాడు లేదా మోసం చేసేందుకు ప్రయత్నిస్తూ ఉండి ఉంటాడు.

## ప్రధాని తండ్రిని ఉద్దేశించి ఖర్గే

# వివాదాస్పద వ్యాఖ్యలు

- ప్రధానిపై ఖర్గే వ్యాఖ్యలు.. తీవ్రంగా స్పందించిన రాంచందర్ రావు
- తీవ్రంగా ఖండించిన తెలంగాణ బీజేపీ చీఫ్ రాంచందర్ రావు
- అధికారానికి దూరమవడంతో కాంగ్రెస్‌లో అసహనం అని వ్యాఖ్య



**హైదరాబాద్ :** ప్రధాని మోదీని ఉద్దేశించి కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే చేసిన వ్యాఖ్యలపై తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. అంతటి సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న సీనియర్ నేత ఇంత దిగజారుడు భాష మాట్లాడటం అత్యంత విచారకరమని అన్నారు. హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడిన రాంచందర్ రావు... గత పన్నెండున్నర ఏళ్లుగా అధికారానికి దూరంగా ఉండటంతో కాంగ్రెస్ నేతల్లో తీవ్రమైన అసహనం కనిపిస్తోందని విమర్శించారు. ఆ నిరాశా నిస్పృహల నుంచే మోదీ తండ్రిని కూడా నిందిస్తూ ఖర్గే వ్యాఖ్యలు చేశారని మండిపడ్డారు. ఖర్గే మాట్లాడిన సభలో వేదికపై ఉన్న నేతల కంటే కింద ఉన్న ప్రేక్షకులు చాలా తక్కువగా ఉన్నారని ఆయన ఎద్దేవా చేశారు. బీహార్‌లోని పాట్నాలో నిన్న జరిగిన ఓ కార్యక్రమంలో మల్లికార్జున ఖర్గే ప్రసంగిస్తుండగా... మిగతా 2లో...

# ప్రతికూల ప్రభావం లేకపోతే ఓకే

## - తుమ్మిడిహెట్టిపై మహారాష్ట్ర సీఎం సానుకూలం!



- తుమ్మిడిహెట్టి ప్రాజెక్టుపై ముంబయిలో చర్చలు జరిగాయి.
- 152 మీటర్ల ఎత్తుతో తుమ్మిడిహెట్టి వద్ద బ్యారేజీ నిర్మాణానికి అంగీకారం తెలపాలని సీఎం రేవంత్‌రెడ్డి మహారాష్ట్రను కోరారు.

**హైదరాబాద్ :** తుమ్మిడిహెట్టి వద్ద ఆనకట్ట నిర్మాణానికి సంబంధించిన అంశంపై ముంబయి వేదికగా తెలంగాణ, మహారాష్ట్ర ముఖ్యమంత్రులు సమావేశం జరిగింది. తెలంగాణ నీటి అవసరాలు, వెనుకబడిన ప్రాంత అభివృద్ధి, గిరిజనుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని తుమ్మిడిహెట్టి వద్ద 152 మీటర్ల ఎత్తుతో ఆనకట్ట నిర్మాణానికి సహకరించాలని సీఎం రేవంత్ రెడ్డి మహారాష్ట్రను కోరారు. తమ రాష్ట్రంపై ప్రతికూల ప్రభావం లేకపోతే తుమ్మిడిహెట్టి వద్ద ఆనకట్ట నిర్మాణానికి గతంలో కుదిరిన ఒప్పందాన్ని పునఃపరిశీలించేందుకు తమకు అభ్యంతరం లేదని, తెలంగాణ నీటి అవసరాలకు సహకరిస్తామని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ తెలిపారు. మిగతా 2లో...

# 'క్రిమినల్స్ నడిపే పార్టీ బీజేపీ'



**న్యూ ఢిల్లీ :** పరువు నష్టం కేసులో లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి ఊరట లభించడంతో బీజేపీపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించింది కాంగ్రెస్. బీజేపీని నేరస్థులు నడిపే పార్టీగా అభివర్ణించింది. గాంధేయ మార్గంలో పోరాడి, ప్రేమ, కరుణ, పట్టుదలతో బీజేపీని ఓడిస్తామని పేర్కొంది. బీజేపీ నేత అమిత్ షాపై 2018లో చేసిన వ్యాఖ్యలకు సంబంధించి ఆయనపై నమోదైన పరువు నష్టం కేసులో ఉత్తర్‌ప్రదేశ్‌లోని సుల్తాన్‌పూర్ ప్రత్యేక ఎంపీ, ఎమ్మెల్యే కోర్టు నిర్దోషిగా సోమవారం ఉదయం ప్రకటించగా, ఆ తీర్పును కాంగ్రెస్ స్వాగతించింది. మిగతా 2లో...

# 'నేను చస్తేనే బిల్లులు ఇస్తారా?'

## సొంత ప్రభుత్వంపై కాంగ్రెస్ ఎమ్మెల్యే ఫైర్!

- సొంత ప్రభుత్వంపై జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి అసంతృప్తి
- పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని డిమాండ్
- 30 వేల మందితో దీక్షకు సిద్ధమని ప్రకటన



**హైదరాబాద్** తెలంగాణలో సొంత ప్రభుత్వంపైనే కాంగ్రెస్ ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేశారు. తననియోజకవర్గంలో పూర్తయిన అభివృద్ధి పనులకు బిల్లులు విడుదల చేయడం లేదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. నేను చస్తే గానీ బిల్లులు చెల్లించరా? అంటూప్రశ్నించారు. అవసరమైతే 30 వేల మందితో కలిసి ఆమరణ నిరాహార దీక్షకు దిగుతానని హెచ్చరించారు. మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల నియోజకవర్గానికి చెందిన అనిరుధ్‌రెడ్డి సోమవారం రాజాపూర్ మండలంలోని రంగారెడ్డిగూడ, గుండ్లపొట్లపల్లి సహా పలు గ్రామాల్లో పర్యటించారు. స్థానికుల సమస్యలను తెలుసుకున్న అనంతరం మీడియాతో మాట్లాడారు. మిగతా 2లో...

## జ్ఞానేశ్ కుమార్ కోసం మోదీ సర్కార్ అన్ని రకాల

# ఎత్తుగడలు వేస్తోంది



**న్యూ ఢిల్లీ :** ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వంపై కాంగ్రెస్ పార్టీ మరోసారి విమర్శలు గుప్పించింది. ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్‌ను కాపాడేందుకు ప్రభుత్వం అన్ని రకాల మార్గాలను ఉపయోగిస్తోందని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆరోపించారు. ఈ మేరకు ఎక్స్?లో పోస్ట్ చేశారు. ఓటు చోరీకి సంబంధించి అనేక అంశాలు వెలుగులోకి వచ్చాయని ఖర్గే అన్నారు. అయినప్పటికీ జ్ఞానేశ్ కుమార్‌కు రక్షణ కల్పించేందుకు మోదీ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆరోపించారు. ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో ఉపయోగిస్తున్న సాఫ్ట్‌వేర్ వివరాలను సమాచార హక్కు చట్టం (ఆర్టీఐ) కింద కోరితే, ఎన్నికల సంఘం వాణిజ్య రహస్యాలు అనే కారణంతో సమాధానం ఇవ్వడానికి నిరాకరించిందని పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై పారదర్శకత అవసరమని డిమాండ్ చేస్తున్నారు. ఉత్తర్‌ప్రదేశ్‌లో 16.18 లక్షల ఫామ్-6 దరఖాస్తులకు సంబంధించిన వివరాలను బహిరంగంగా వెల్లడించలేదని ఆరోపించారు. పిలిభిత్ జిల్లాలో 10,470 మంది ఓటర్ల రికార్డుల్లో అవకతవకలు గుర్తించినట్లు పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఫామ్-6, ఫామ్-7, ఫామ్-8 దరఖాస్తులపై విచారణకు ఆదేశించాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆయన అన్నారు. మిగతా 2లో...

## బీఆర్ఎస్ సత్యదూరమైన

# ఆరోపణలు చేస్తోంది

- రాజకీయ లబ్ధి కోసమే బీఆర్ఎస్ విమర్శలు చేస్తోందని చామల ఆరోపణ
- రాష్ట్ర ప్రజలపై బీఆర్ఎస్ నేతలకు ప్రేమ లేదని విమర్శ
- ఎల్ నినో ప్రభావంపై అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని నిర్ణయించిన ప్రభుత్వం



**హైదరాబాద్ :** తెలంగాణలో నెలకొన్న కరవు పరిస్థితులపై అధికార, విపక్షాల మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది. కేవలం రాజకీయ లబ్ధి కోసమే బీఆర్ఎస్ నేతలు సత్యదూరమైన విమర్శలు చేస్తున్నారని భువనగిరి కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఆరోపించారు. రాష్ట్ర ప్రజలపై బీఆర్ఎస్ నేతలకు ప్రేమ లేదని, కేవలం రాజకీయాలే వారికి ముఖ్యమని ఆయన విమర్శించారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ, రాష్ట్రంలో కరవు రావాలని బీఆర్ఎస్ నేతలు కోరుకుంటున్నారని, అందుకోసం ప్రభుత్వంపై అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇంగితం లేకుండా మాట్లాడుతున్నారని ఆయన విమర్శించారు. మరోవైపు, రాష్ట్రంలో ఎల్ నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితులపై చర్చించేందుకు మిగతా 2లో...

# హైదరాబాద్‌లో డ్రగ్స్‌పై ఈగల్ ఫోర్స్ ఉక్కుపాదం

**హైదరాబాద్, అక్టోబరు 26 :** హైదరాబాద్‌లో గంజాయి విక్రయాలపై ఈగల్ ఫోర్స్ అధికారులు (సోమవారం) ఆకస్మిక దాడులు జరిపారు.



ఈ తనిఖీల్లో ఎల్‌బీఎస్ నగర్‌లో ఇంటి నుంచే గంజాయి విక్రయిస్తున్న 75 ఏళ్ల షేక్ జాతెన్ బీని అరెస్ట్ చేశారు. నిందితురాలి ఇంట్లో 41 గంజాయి ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. ఆమె దగ్గరి నుంచి మొత్తం 179.1 గ్రాముల గంజాయిని సీజ్ చేశారు. ఈ ఆపరేషన్‌లో 70 మంది గంజాయి వినియోగదారులను గుర్తించారు. 66 మందికి వైద్య పరీక్షలు జరపగా.. ఈ పరీక్షల్లో డ్రగ్స్ తీసుకున్నట్లుగా పాజిటివ్‌గా నిర్ధారించారు. గంజాయి వినియోగదారుల్లో ముగ్గురు బాలురని, మరో 65 మందిని మిగతా 2లో...

## హైదరాబాద్‌లో అమిత్ షా

# పాదయాత్ర.



**హైదరాబాద్, అక్టోబరు 26 :** తెలంగాణలో ఓట్ల తొలగింపు అంశంపై బీజేపీ, కాంగ్రెస్ మధ్య రాజకీయ పోరు మరింత వేడెక్కుతోంది. నవంబర్ 1న ఢిల్లీలో కాంగ్రెస్ నిర్వహించనున్న 'ఓట్ చోరీ' వ్యతిరేక ర్యాలీకి మరుసటి రోజే హైదరాబాద్‌లో బీజేపీ పాదయాత్ర చేపట్టనుంది. కేంద్ర హోంమంత్రి అమిత్ షా నవంబర్ 2న ఈ కార్యక్రమంలో పాల్గొననున్నారు. 'లోక్‌తంత్ర బచావో - అరాజకతా హటావో' (ప్రజాస్వామ్యాన్ని కాపాడండి - అరాచకాన్ని అడ్డుకోండి) నినాదంతో ఈ యాత్ర నిర్వహించనున్నట్లు తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు ఎన్. రామచందర్‌రావు వెల్లడించారు. ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్)పై కాంగ్రెస్ తప్పుడు ప్రచారం చేస్తోందని మిగతా 2లో...

# మిత్రధర్మం పాటించాల్సిందే

## టీడీపీ ముఖ్య నేతలకు చంద్రబాబు కీలక ఆదేశాలు

- స్థానిక ఎన్నికలపై పార్టీ ముఖ్య నేతలతో సీఎం చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్
- 'చెప్పాం-చేస్తున్నాం' ప్రచారంతో ప్రజల్లోకి వెళ్లాలని నేతలకు ఆదేశం



**అమరావతి:** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు పార్టీ ముఖ్య నేతలతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ ఎన్నికలను అత్యంత సీరియస్‌గా తీసుకోవాలని, ప్రతిఒక్కరూ విజయమే లక్ష్యంగా పనిచేయాలని ఆయన దిశానిర్దేశం చేశారు. 'చెప్పాం-చేస్తున్నాం' అనే నినాదంతో ప్రభుత్వ విజయాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని, అదే సమయంలో మిత్రధర్మాన్ని తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు. టెలీకాన్ఫరెన్స్‌లో చంద్రబాబు మాట్లాడుతూ.. "2024 సార్వత్రిక ఎన్నికల్లో అద్భుత విజయం తర్వాత మనం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నాం. 151 సీట్లతో గెలిచి అరాచకాలు సృష్టించిన గొడ్డలి పార్టీని ప్రజలు కేవలం 11 సీట్లకే పరిమితం చేసి తిరుగుబాటు చేశారు. ఇప్పుడు మనం అధికారంలోకి వచ్చాక సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను పెద్ద ఎత్తున చేపట్టాం. ప్రభుత్వ సేవలను సులభతరం చేస్తూ సుపరి పాలన అందిస్తున్నాం. ఈ మంచి పనులను ప్రజలకు వివరించాలి" అని అన్నారు. కూటమి పార్టీల మధ్య క్షేత్రస్థాయిలో చక్కటి సమన్వయం ఉండాలని చంద్రబాబు గట్టిగా సూచించారు. "కూటమిలోని మూడు పార్టీల కార్యకర్తలు ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధులుగా నిలవాలి. మిత్రధర్మాన్ని పాటించడంలో ఎలాంటి వెసులుబాటు ఉండదు. మూడు స్థాయిల్లోనూ (కేంద్ర, రాష్ట్ర, స్థానిక) ఒకే ప్రభుత్వం ఉంటే జరిగే అభివృద్ధిని ప్రజలకు వివరించాలి. వార్డు, డివిజన్ మొదలు ప్రతి స్థానంలోనూ కూటమి జెండాలు ఎగరాలి" అని ఆయన స్పష్టం చేశారు. మిగతా 2లో...

## ఏపీకి నీళ్లు వదిలి తెలంగాణకు

# కరువు తెచ్చిందే కాంగ్రెస్



**హైదరాబాద్ :** ఏపీకి నీళ్లు వదిలి తెలంగాణకు కరువు తెచ్చిందే కాంగ్రెస్ పార్టీ అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు ఆరోపించారు. తెలంగాణభవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమా వేశంలో ఆయన మాట్లాడుతూ. 100 రోజులు 24 గంటలు నిరాటంకంగా పట్టిసీమ మోటార్ల ద్వారా నీళ్లెత్తిర్రు.. గోదావరి, కృష్ణా డెల్టాలను కాపాడుకున్నం.. అని పత్రికల్లో చదివాం. చంద్రబాబు నాయుడు 100 రోజులు పట్టిసీమ ద్వారా నీళ్లు ఎత్తి ఏపీకి కరువు లేకుండా చేశారు. మరి అదే గోదావరి నదిమీద పట్టిసీమ పైభాగంలో సమ్మక్క బ్యారేజ్ కట్టి, దేవాదుల ఫేజ్ 3 కూడా మిగతా 2లో...

## హీరోయిన్లతో కేటీఆర్

# దుబాయ్ వెళ్లారు



**హైదరాబాద్ :** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను లక్ష్యంగా చేసుకుని కాంగ్రెస్ ఎమ్మెల్సీ వెంకట్ బల్మూర్ తీవ్రమైన వ్యక్తిగత ఆరోపణలు చేశారు. కేటీఆర్ తన పేరును మార్చుకుని ఇద్దరు హీరోయిన్లతో కలిసి దుబాయ్ వెళ్లారని ఆయన సంచలన ఆరోపణలు చేశారు. 'రామ్ కేటీ', 'కే రామ్' అనే పేర్లతో కేటీఆర్ ఇద్దరు హీరోయిన్లు, మరో ఇద్దరు ప్రముఖులతో కలిసి దుబాయ్‌కు మిగతా 2లో...

## ప్రధాని తండ్రిని ఉద్దేశించి ఖర్గే

ఓ వ్యక్తి మోదీ ఓడిపోరంటూ నినాదాలు చేశారు. దీనికి స్పందించిన ఖర్గే.. 'మోదీ కా బాప్ భీ జాయేగా' (మోదీ అబ్బ కూడా దిగిపోవాల్సిందే) అంటూ వ్యాఖ్యానించారు.ఈ వ్యాఖ్యలు దేశవ్యాప్తంగా రాజకీయ దుమారం రేపాయి. కేంద్ర హోం మంత్రి అమిత్ షా సహా పలువురు బీజేపీ నేతలు ఖర్గే వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. ఈ ఘటనపై పాట్నాలోని పోలీస్ స్టేషన్‌లో బీజేపీ నేతలు ఫిర్యాదు కూడా చేశారు. దీంతో ఈ వివాదం మరింత ముదిరింది.

## ప్రతికూల ప్రభావం లేకపోతే ఓకే

కేంద్ర జలసంఘం అధ్యయనంతో పాటు రెండు రాష్ట్రాల అధికారులతో కూడిన కమిటీ అన్ని అంశాలను పరిశీలించాలని ప్రతిపాదించారు. ముంపు, ప్రభావిత ప్రాంతానికి సంబంధించి ప్రత్యామ్నాయాలను కూడా అధ్యయనం చేయాలని సూచించారు.తుమ్మిడిహెట్టి వద్ద 152 మీటర్ల ఎత్తుతో ఆనకట్ట నిర్మాణానికి సంబంధించిన అంశాలపై ముంబైలోని సహ్యాద్రి స్టేట్ గెస్ట్ హౌస్ వేదికగా మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్‌తో సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ బృందం సమావేశమైంది. రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు రామకృష్ణారావు, రెండు రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులు, నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులు సమావేశంలో పాల్గొన్నారు.తుమ్మిడిహెట్టి ఆనకట్ట ఎత్తు పెంపు అంశంపై మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్?తో చర్చలు చాలా ఫలవంతంగా ముగిశాయని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం అనంతరం ఎక్స్ వేదికగా స్పందించిన రేవంత్ రెడ్డి తమ ప్రతిపాదనను పెద్ద హృదయంతో పరిశీలించారని ఫడణవీస్‌కు కృతజ్ఞతలు చెప్పారు.

## 'క్రిమినల్స్ నడిపే పార్టీ బీజేపీ'

నిజం గెలిచిందని పేర్కొంది.బీజేపీ అధికారంలోకి రావడానికి నేరాలకు పాల్పడిన వారిని ప్రోత్సహిస్తోందని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ఆరోపించారు. ఆ పార్టీని ఓడించేందుకు తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. అయితే ఆ పోరాటం హింసకు తావులేకుండా మహాత్మా గాంధీ చూపిన మార్గంలోనే సాగుతుందని చెప్పారు. ప్రేమ, కరుణ, పట్టుదలతో బీజేపీని ఎదుర్కొంటామని పేర్కొన్నారు. రాహుల్ గాంధీ 2018లో చేసిన వ్యాఖ్యల్లో పరువు నష్టం కలిగించే అంశం లేదని కోర్టు స్పష్టం చేసిందని కేసీ వేణుగోపాల్ పేర్కొన్నారు.అమిత్ షాను వ్యక్తిగతంగా కించపరచాలనే ఉద్దేశంతో ఆ వ్యాఖ్యలు చేయలేదని రాహుల్ తరఫున హాజరైన న్యాయవాది వాదించారు. "ఈ కేసులో రాహుల్ గాంధీ నిర్దోషిగా విడుదలయ్యారు. ఫిర్యాదుదారునికి దావా వేసేందుకు చట్టపరమైన అర్హత లేదని కోర్టు నిర్ధారించింది. రాహుల్ గాంధీ నిర్దోషిగా తేలడం పట్ల ప్రస్తుతం మా సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నాం. తీర్పు ఉత్తర్వులను పూర్తిగా పరిశీలించలేదు. ఈ కేసును కొట్టివేయడానికి గల నిర్దిష్ట కారణాలు లేదా ప్రాతిపదిక ఏమిటో, పూర్తి తీర్పు ప్రతిని చూసిన తర్వాతే చెప్పగలము" అని రాహుల్ తరఫు న్యాయవాది కాశీ ప్రసాద్ శుక్లా అన్నారు.

తాజాగా ఆ కేసులో విచారణ పూర్తి చేసిన సుల్తాన్‌పూర్ ప్రత్యేక కోర్టు రాహుల్ గాంధీని నిర్దోషిగా ప్రకటించింది. అదనపు చీఫ్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ శుభమ్ వర్మ తీర్పు వెలువరించారు. కోర్టు నిర్ణయంతో ఎనిమిదేళ్లుగా కొనసాగుతున్న ఆ కేసుకు ముగింపు లభించింది. తీర్పు వెలువడిన సమయంలో రాహుల్ గాంధీ కోర్టులోనే ఉన్నారు. అనంతరం ఆయన బయటకు రాగానే కాంగ్రెస్ కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు.

## 'నేను చస్తేనే బిల్లులు ఇస్తారా?'

తన నియోజకవర్గంలో పూర్తయిన పనులతో పాటు ప్రస్తుతం కొనసాగుతున్న అభివృద్ధి పనులకు సంబంధించిన బిల్లులను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

ప్రభుత్వం, సచివాలయం తీరుపై అనిరుధ్‌రెడ్డి తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. మంత్రుల నియోజకవర్గాల్లోనే బిల్లులు చెల్లిస్తారా? మిగతా ఎమ్మెల్యేల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. ఇటీవల ఓ కాంట్రాక్టర్ చనిపోయిన తర్వాత ఆయనకు రూ.5 కోట్ల బిల్లు మంజూరు చేసిన విషయాన్ని ప్రస్తావించారు. తన నియోజకవర్గ పనుల బిల్లుల కోసం తాను చనిపోతేనే నిధులు విడుదల చేస్తారా? అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాలు సమానంగా అభివృద్ధి చెందితేనే ప్రభుత్వం నిలబడుతుందని అనిరుధ్‌రెడ్డి అన్నారు. జడ్చర్ల నియోజకవర్గానికి సాగునీరు అందించేందుకు పార్టీలకు అతీతంగా పోరాడతామని స్పష్టం చేశారు. రైతుల ప్రయోజనాల కోసం ఎంతదూరమైనా వెళతానని చెప్పారు.

## బీఆర్ఎస్ సత్యదూరమైన

ప్రభుత్వం సిద్ధమైంది. ఈ నెల 28వ తేదీన అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని నిర్ణయించింది. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అధ్యక్షతన సచివాలయంలో ఈ భేటీ జరగనుంది. కరవు నివారణ చర్యలపై అన్ని పార్టీల నుంచి సూచనలు స్వీకరించనున్నారు.

## హైదరాబాద్‌లో డ్రగ్స్‌పై

పునరావాస కేంద్రాలకు ఈగల్ అధికారులు తరలించారు. అలాగే, గాంధీ రిహాబిలిటేషన్ సెంటర్‌కు 45 మందిని, ఆమనగల్ కేంద్రానికి 15 మంది, కొత్తూరు కేంద్రానికి ఐదుగురిని తరలించారు. ఈ కేసుతో సంబంధం ఉన్న మరో ఐదుగురు పరారీలో ఉన్నట్లు అధికారులు తెలిపారు. పరారీలో ఉన్న వారి కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. గంజాయి సరఫరా మూలాలు, ఇతర వ్యక్తుల పాత్రపై ఈగల్ అధికారులు ప్రత్యేకంగా దర్యాప్తు చేస్తున్నారు. నిందితురాలు షేక్ జాతెన్ బీపై గతంలో మరో ఏడు కేసులు ఉన్నట్లు గుర్తించారు.అలాగే, గచ్చిబౌలిలో తెలంగాణ టాస్క్‌ఫోర్స్ టీమ్ తనిఖీలు చేసి డ్రగ్స్‌ను పట్టుకున్నారు. ఖాజాగూడా సర్వీస్ రోడ్డులో డ్రగ్స్ విక్రయిస్తుండగా ఫొటోగ్రాఫర్ ఏ. సాయిరామ్‌ను అరెస్ట్ చేశారు. నిందితుడు సాయిరామ్ నుంచి 4.45 గ్రాముల వీణహీూ డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. గ్రాము రూ.10 వేల చొప్పున అతడు డ్రగ్స్ విక్రయిస్తున్నట్లు గుర్తించారు. నిందితుడి నుంచి కారు, డిజిటల్ వేయింగ్ మిషన్, 2 సెల్‌ఫోన్లను సీజ్ చేశారు. పరారీలో ఉన్న మరో ఇద్దరు నిందితులు మహేశ్‌రెడ్డి, తాండ్ర హరిశ్చంద్ర కోసం గాలింపు చర్యలు చేపట్టారు. నిందితులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం రాజమండ్రికి చెందినవారిగా గుర్తించారు.

## హైదరాబాద్‌లో అమిత్ షా

రామచందర్‌రావు ఆరోపించారు. రాష్ట్రంలో, దేశంలో అశాంతి సృష్టించేందుకు ప్రయత్నిస్తోందని విమర్శించారు. కాంగ్రెస్ ఆరోపణలకు సమాధానంగా ప్రజల్లోకి వెళ్లాలని బీజేపీ నిర్ణయించినట్లు తెలిపారు. రాష్ట్రంలో ఓటర్ల పేర్లు తొలగిస్తున్నారన్న ఆరోపణలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి రామచందర్‌రావు సవాల్ విసిరారు. ముఖ్యమంత్రి స్వగ్రామం కొండారెడ్డిపల్లికి తనతో కలిసి రావాలని, అక్కడ ఓటర్ల జాబితా నుంచి ఎన్ని పేర్లు తొలగించారో పరిశీలిద్దామని అన్నారు. ఓటర్ల జాబితా నుంచి పేర్లు తొలగించినట్లు ఆధారాలున్న కనీసం పది మంది ఓటర్ల వివరాలను చూపించాలని తెలంగాణ కాంగ్రెస్ మంత్రులను కోరారు. అర్హులైన ఓటర్లు తమ పేర్లను మళ్లీ చేర్చుకునేందుకు అవకాశం ఉందని చెప్పారు. ఎస్ఐఆర్‌లో 13 కోట్ల మంది ఓటర్ల పేర్లు తొలగించారన్న ప్రతిపక్ష వాదనలో వాస్తవాలను పరిశీలించాలని రామచందర్‌రావు అన్నారు. ఆ సంఖ్యలో మరణించినవారు, చిరునామా మారినవారు, అందుబాటులో లేనివారు, ఒకటి కంటే ఎక్కువ చోట్ల ఓటు నమోదు చేసుకున్నవారు ఉన్నారని పేర్కొన్నారు.

## హీరోయిన్లతో కేటీఆర్

వెళ్లారని ఆరోపించారు. ఎవరికీ దొరక్కుండా ఉండేందుకే హైదరాబాద్ నుంచి నేరుగా కాకుండా, బెంగళూరు, ఢిల్లీ మీదుగా ప్రయాణించారని పేర్కొన్నారు. తాను చెబుతున్నవి అబద్ధమైతే, తన కొడుకు మీద ఒట్టేసి చెప్పగలరా అని కేటీఆర్‌కు ఆయన సవాల్ విసిరారు.

## ఏపీకి నీళ్లు వదిలి తెలంగాణకు

పూర్తి చేసి మీ చేతిలో పెట్టారు. మరి మీరు ఎన్ని రోజులు మోటార్లు నడిపారు. ఎన్ని గంటలు మోటార్లు నడిపారు.. ఎన్ని నీళ్లు ఎత్తారో ఒక శ్వేతపత్రం విడుదల చేయాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు. మనం ఒడిసిపడితే కిందికి పట్టిసీమకు, ఆంధ్రాకు నీళ్లు పోనే పోవు కదా..మీరుఎత్తుకున్నంక మిగిలితేనే కిందికి పోవాలే. మరి 100 రోజులు 24 గంటలు పట్టిసీమ మోటార్లు నడిపి ఆంధ్రప్రదేశ్ నీళ్లు ఎత్తింది ఎట్లా..?

## జ్ఞానేశ్ కుమార్ కోసం మోదీ సర్కార్ అన్ని రకాల

ఓటరు జాబితాల్లో కొత్తగా పేర్లు చేర్చడం, తొలగించడం, వివరాల్లో మార్పులు చేయడం వంటి ప్రక్రియల్లో ఈ ఫారాలు కీలక పాత్ర పోషిస్తాయి.మరోవైపు, నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుతున్నాయంటూ ప్రధాని మోదీని కాంగ్రెస్ లక్ష్యంగా చేసుకుంది.

# ఏది అనుమానాస్పదం?



పదిహేను మాసాల క్రితం అనుమానాస్పద పరిస్థితుల్లో ఉపరాష్ట్రపతి పదవి నుండి హఠాత్తుగా ఆరోగ్య కారణాల సాకుతో వైదొలిగిన జగదీప్ ధన్ఖడ్ ఆర్ఎస్ఎస్ దసరా ఉత్సవాల సందర్భంగా వారి వేదిక మీద కనిపించడం పెద్ద ఎత్తున చర్చకు అవకాశం కల్పించింది. ఓ పక్క బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ధన్ఖడ్ కు ఢిల్లీలో మాజీ ఉప రాష్ట్రపతి హోదాలో గృహవసతి కూడా కల్పించకుండా ఆయనని అవస్త పెడుతున్నదన్న వాదన వినబడుతుంటే బీజేపీ సైద్ధాంతిక గురువు ఆర్ఎస్ఎస్ దసరా ఉత్సవాలకు ఆహ్వానిస్తే చర్చ జరగకుండా ఎందుకు ఉంటుంది?. అవి మామూలు దసరా ఉత్సవాలు కాదు, ఏటేటా దసరా పండగనాడు ఆర్ఎస్ఎస్ కేంద్ర స్థానమయిన నాగపూ ర్‌లో ఆ సంస్థ స్థాపక దినోత్సవం కూడా జరుగుతుంది, ఈ ఏడాది దసరానాడు మరింత ప్రాధాన్యత లభించడానికి కారణం ఆర్ఎస్ఎస్ శత జయంతి సంవత్సరపు వేడుకల ముగింపు కూడా దీనికి తోడుకావడం. ఈ దసరా నాడు నాగపుర్ లోని రేశం బాఘ్ మైదానంలో జరిగిన ఇంత ప్రాముఖ్యత గల ఈ ఉత్సవాలకు జగదీప్ ధన్ఖడ్ ను ఆర్ఎస్ఎస్ పెద్దలు ఎందుకు విశేష అతిథిగా ఆహ్వానించినట్టు ? ఈ వేడుకల్లో నాగపూర్ కు అత్యంత ఇష్టులయిన మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్, కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ తో పాటు ముఖ్య అతిథిగా దయినిక్ జాగరణ్ దిన పత్రిక సంపాదకులు సంజయ్ గుప్తా, ఇజ్రాయెల్ కాన్సులర్ జనరల్ యానివ్ రీవాచ్, సరసన ఆర్ఎస్ఎస్ మహానేత మోహన్ భాగవత్ తో కలిసి వేదికను పంచుకున్నారు ధన్ఖడ్.అసలు కోరి పిలిపించుకుని ఉపరాష్ట్రపతిగా నియమించుకున్న ఒకప్పటి అత్యంత ఇష్టుడు జగదీప్ ధన్ఖడ్ ను మోడీ, అమిత్ షా ద్వయం ఎందుకు అంత అవమానించి బయటకు పంపించారు? ఆ ఇద్దరికి ఇష్టుడు అనడానికి ఆయన ఉప రాష్ట్రపతి కాక ముందు వెలగబెట్టిన వ్యవహారాలే కారణం . మామూలుగా ఉపరాష్ట్రపతి పదవికి ఎవరిని ఎంపిక చేస్తారు అంటే రెండు రకాల వారిని అని చెప్పుకోవచ్చు. అది రెండువేల ప ద్నాలుగు నుండి . అంతకు ముందు వచ్చిన ఉప రాష్ట్రపతులందరూ ఈ కోవ కు చెందిన వారేం కాదు . మహామేధావులు , గొప్ప నైతికత కలిగిన వారు కూడా ఉప రాష్ట్రపతులుగా పనిచేసిన వారిలో ఉన్నారు . ఉపరాష్ట్రపతి అంత ఆషామాషీ పదవేమీ కాదు .ఆ పదవిలో ఉన్నవారు రాజ్యసభ అధ్యక్షులుగా వ్యవహరిస్తారు . రాజ్యసభ పెద్దల సభ కదా, పెద్దల సభను ఆదుపు చేసే , సరైన తోవలో నడిపించే బాధ్యత అన్నమాట . మోడీ, అమిత్ షాలు కేంద్ర ప్రభుత్వ పగ్గాలు చేపట్టాక ఇటువంటి పదవులకు రాజకీయంగా ఇక పై క్రియాశీలకంగా ఉంటే తమకు ఇబ్బందిగా తయారవుతారనుకున్న వారిని లేదా తమకు అత్యంత విధేయులుగా నడుచుకునే వారిని నియమించడం మొదలైంది. జగదీప్ ధన్ఖడ్ జనతాదళ్ , కాంగ్రెస్ పార్టీ ల మీదుగా బీజేపీలోకి వచ్చి చేరాక మోడీ రెండవసారి ప్రధానమంత్రి అయిన వెంటనే రెండువేల పందొమ్మిదిలో పశ్చిమ బెంగాల్ గవర్నర్ గా నియమితుడైనాక తక్కువ విధేయతేమి ప్రదర్శించ లేదు . అక్కడి రాష్ట్ర ప్రభుత్వంతోనూ అప్పటి ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తోనూ అనేక మార్లు ఘర్షణ లకు దిగారు . గవర్నర్ పదవిలో ఉంటూ పలుమార్లు ట్విట్టర్ ద్వారా, ప్రచార ప్రసార మాధ్యమాల ద్వారా రాజకీయ అంశాల మీద వివాదాస్పద వ్యాఖ్యలు చేసే వారు పశ్చిమ బెంగాల్ అసలైన ప్రతిపక్ష నాయకుడు అని ఆయనను తృణమూల్ కాంగ్రెస్ ఎద్దేవా చేసే దశకు ఆయన రాజకీయ వ్యాఖ్యలు హద్దులు మీరాయి . అనైతికమైన , జుగుప్సాకరమైన పద్ధతుల్లో తన పేరును పలు సందర్భాలలో ఉచ్చరిస్తున్నారన్న కారణం చేత ధన్ఖడ్ ను మమతా బెనర్జీ ఎక్స్ లో బ్లాక్ కూడా చేశారు. ఒక ముఖ్య మంత్రి తన రాష్ట్ర గవర్నర్ నే బ్లాక్ చేసారంటే విబేధాలు ఏ స్థాయి కి పోయి ఉంటాయో అర్ధం చేసుకోవొచ్చు . అంతటి విధేయుడైన ధన్ఖడ్ ను రెండువేల ఇరవై రెండులో ఉపరాష్ట్రపతి పదవికి పోటీలో నిలబెట్టినప్పుడు బీజేపీ ఆయనను కిసాన్ పుత్ర అని ఆకాశానికి ఎత్తేసింది . ఆయన నామినేషన్ దాఖలుకు స్వయంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వాన పలువురు కేంద్ర మంత్రులు, బీజేపీ నాయకులు పెద్ద ఊరేగింపుగా వెళ్లారు . మూడు సంవత్సరాలు గడవక ముందే ఎందుకు ఈ ముచ్చట ముగిసిపోయిందో మరి . ఆయన ఉపరాష్ట్రపతి పదవికి అనుమానాస్పద రీతిలో రాజీనామా చేశారు.వాళ్లు ఎందుకు పంపించారు ? ఆర్ఎస్ఎస్ ఎందుకు ఇంత విశిష్ట ఘట్టంలో ఆయనను మళ్లీ తన వేదిక మీదకు ఆహ్వానించింది ? కొంతకాలంగా బయట చర్చ జరుగుతున్నట్టు బీజేపీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వానికి ఆర్ఎస్ఎస్ కు పొసగడం లేదా? ఈ సమయంలో ధన్ఖడ్ ను ఆహ్వానించడం ఆర్ఎస్ఎస్ తన ఆధిపత్యాన్ని చాటుకోవడానికి చేసిన ప్రయత్నంగా సంఘ్ వర్గాలు భావిస్తున్నాయి. గత కొన్నిఏళ్ళుగా ఆర్ఎస్ఎస్ మీద బీజేపీదే పై చేయిగా మారిందన్న అపోహను ధన్ఖడ్ కు ఆహ్వానం పలకడంతో తొలగించినట్టు అయిందని ఆ వర్గాలు పేర్కొంటున్నాయి . గత కొద్ది సంవత్సరాలు గా ఆర్ ఎస్ ఎస్ చీఫ్ మోహన్ భాగవత్ అన్యాపదేశంగానే అయినా చేస్తున్న కొన్ని ప్రకటనలు కేంద్రం లో అధికారం లో ఉన్న భారతీయ జనతా పార్టీ నాయకత్వానికి చురకలు అంటించే విధంగానే ఉంటూ వొచ్చాయి . గత సంవత్సరం దసరా వేడుకల సందర్భం గా మోహన్ భాగవత్ తన ప్రసంగం లో మణిపూర్ రాష్ట్రం లో మత కల్లోలాల పట్ల తన ఆందోళన వ్యక్తం చేసారు. ఒక సంవత్సర కాలం గడిచాక కూడా ఆ రాష్ట్రం శాంతి నెలకొనే పరిస్థితుల కోసం ఎదురు చూడాల్సి వొస్తున్నది అని ఆయన చేసిన వ్యాఖ్యానాన్ని కేంద్ర ప్రభుత్వం అక్కడి పరిస్థితిని చక్కదిద్దేందుకు సరయిన రీతిలో పని చెయ్యలేదన్న అర్ధం స్ఫురించే విధంగా ఉంది . ఈ ప్రకటన తరువాతనే మోడీ మొదటి సారి మణిపూర్ లో పర్యటించారు.ఇంకో సందర్భంలో మోహన్ భగవత్ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ వైఖరిని ఎత్తి చూపుతున్నట్టు గా ప్రజాస్వామ్యం లో ప్రతిపక్షాన్ని ప్రతిపక్షంగానే చూడాలి తప్ప దేశద్రోహులుగా కాదు అంటారు . ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ వయసు 75 ఏళ్ళకు సమీపిస్తున్న తరుణంలో ఆ వయసు రాగానే అందరూ పదవీ విరమణ చెయ్యాలన్నది ఆర్ ఎస్ ఎస్ నిబంధన అన్న మోహన్ భగవత్ తరువాత మళ్ళీ ఏ కారణం చేతనో అట్లా అనలేదని సవరించుకోవడానికి మధ్యన మోడీ ఒక సారి నాగపూర్ సందర్శించారనే వార్తలు కూడా వొచ్చాయి. ఆర్ ఎస్ ఎస్ అధినేత అనుసరించిన అటువంటి ధోరణి కొనసాగింపుగానే ధన్ఖడ్ ను ఆహ్వానించడం జరిగిందేమో.కేంద్రం లో నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని గద్దె దింపి రాహుల్ గాంధీ ని ప్రధాన మంత్రి ని చెయ్యడానికి ఏదయినా కుట్ర జరిగిందా ? ఆ కుట్ర ను అమెరికా నుండి కొన్ని విదేశీ శక్తులు అప్పటి ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్ఖడ్ ద్వారా అమలు చేయ్యాలనుకున్నాయా? ఆ కుట్ర లో అనీల్ అంబాని అనే వ్యాపార వేత్త కూడా ఉన్నాడా?. ఇదంతా తెలిసినందుకే ధన్ఖడ్ చేత మోడీ అంత హడావుడిగా రాజీనామా చేయించారా? ధన్ఖడ్ రాజీనామా తరువాత ఇటువంటి కథ ఒకటి పెద్ద ఎత్తున ప్రచారం లోకి వొచ్చింది.అదే నిజం అయి ఉంటే ధన్కడ్ ను ఆర్ ఎస్ ఎస్ తన సభలకు విశిష్ట అతిధి గా ఎందుకు ఆహ్వానిస్తుంది ? మోడీ అంటే ఆర్ ఎస్ ఎస్ కు గిట్టడం లేదనే అనుకుందాం. ఆయనను పదవిలో నుండి దించేసి తమ మాట వినే , తమ బాటలో నడిచే ఇంకో విధేయుడిని చూసుకుంటుంది కానీ తమ బద్ధ శత్రువు రాహుల్ గాంధీ ని ప్రధాన మంత్రిని చెయ్యడానికి మోడీని దింపే కుట్ర లో భాగస్తుడయితే ధన్ఖడ్ ను ఎందుకు దగ్గరికి రానిస్తుంది ? విదేశీ శక్తుల కుట్ర సంగతేమో కానీ , ఆర్ ఎస్ ఎస్ కు మోడీ నచ్చడం లేదనీ , అదానీకి మాత్రమే లాభం చేస్తున్నందు వల్ల మోడీ అంటే దేశం లోని వ్యాపార వర్గాలన్నిటికీ ఆయన అంటే పడటం లేదనీ , జగదీప్ ధన్ఖడ్ ను కలిస్తే మరిన్ని వివరాలు తెలుస్తాయనీ అనిల్ అంబాని ఆంధ్ర ప్రదేశ్ ముఖ్య మంత్రి చంద్ర బాబు నాయుడుకు చెప్పారనీ , ఆ తరువాత చంద్ర బాబు నాయుడు కుమారుడు లోకేష్ ధన్ఖడ్ ను కలుసుకున్నారనీ ఆంధ్ర ప్రదేశ్ లో అత్యంత విశ్వసనీయత కలిగిన ఒక జిల్లా పత్రిక కథనం.ఇదంతా తెలిసి మోడీ చంద్రబాబు నాయుడు ను పిలిచి నిలదీస్తే అటువంటిదేమీ లేదనీ ఇంకో సారి జరగకుండా చూసుకుంటామని ఏదో పొంతన లేని సమాధానం చెప్పి తప్పించుకున్నారని , అప్పటి నుండే చంద్ర బాబు మోడీ భజన మరింత శృతి మించిందనీ యూ ట్యూబ్ చానళ్ళలో వార్తలొచ్చాయి . ఇటువంటి వార్తలు నిజాలని నిర్ధారించడానికి అవకాశం లేదు . బహిరంగంగా జరిగే వాటిని కుట్రలు అనరు కదా , కుట్రలు రహస్యంగానే జరుగుతాయి . అవి నిర్ధారణ కావు . అంత మాత్రాన నిజం కావనీ అనుకోవలసిన పనిలేదు రాహుల్ గాంధీ ని ప్రధాన మంత్రి ని చెయ్యడానికి విదేశీ శక్తులు కుట్ర పన్నడం కాదు కానీ మోడీ ని దింపడానికి మాత్రం ప్రయత్నాలు జరిగాయని ఆ క్రమంలోనే ధన్ఖడ్ ఉద్యోగానికి ఎసరు వచ్చిందనీ అనిపిస్తున్నది . మొన్న దసరా నాటి నాగపూర్ వేదిక మీద ధన్ఖడ్ ప్రత్యక్షం కావడం తో ఆర్ ఎస్ ఎస్ ఏమన్నా ఈ ప్రయత్నం లో భాగస్వామి అయిందా అన్న అనుమానాలు కూడా రావొచ్చు .గుమ్మడికాయల దొంగ అంటే భుజాలు తడుముకున్నట్టు ఈ మొత్తం కుట్ర లో చంద్ర బాబు నాయుడు కు ఆయన కుమారుడు లోకేష్ కు ఎటువంటి సంబంధం లేదని చెప్పుకోవడం కోసం ఓ సంవత్సరం గడిచిపోయాక , భూమి ఉన్నంత కాలం బాబే ముఖ్య మంత్రి గా ఉండాలి , మిగతా రాజకీయ పార్టీలన్నీ నాశనం అయిపోవాలి అని శాపనార్థాలు పెట్టె ఒక పత్రికా పిల్లి ధన్ఖడ్ వెనుక అసలు కథ అని ఈ విదేశీ కుట్ర కథ ను మొదటి పేజి లోకి తెచ్చింది. చంద్ర బాబు నాయుడు కు కుట్రలు కుతంత్రాలు తెలియవు , పైగా ఆయనే మోడీ ని ఈ విషయం లో హెచ్చరించాడు అని కూడా ఆ పత్రిక రాసుకొచ్చింది . అయితే లోకేష్ ఎన్నడూ ధన్ఖడ్ ను కలవలేదని చెప్పేందుకు తెగ ప్రయత్నించి దొరికిపోయింది .

అదే పత్రిక గత ఏడాది జూన్ 18న, అంటే ధన్ఖడ్ రాజీనామా కు కొద్ది రోజుల ముందు లోకేష్ ఆయనను ఢిల్లీ లో కలిసిన ఫోటో తన పత్రిక లో కూడా ప్రచురించిన విషయం మరిచి పోయింది. ఇంతకు ఏది అనుమానాస్పదం? జగదీప్ ధన్ఖడ్ విదేశీ శక్తులతో కలిసి మోడీ ప్రభుత్వాన్ని కూల్చేందుకు కుట్ర చేయడానికి ప్రయత్నించడమా? ఎన్డీఏ భాగస్వామిగా ఉంటూనే చంద్రబాబు నాయుడు ఆయన కుమారుడు లోకేశ్ నాయుడు మోడీ ప్రభుత్వాన్ని అస్థిరత్వం పాల్జేసేందుకు అనీల్ అంబానీ ద్వారా ధన్ఖడ్ ను చేరుకునేందుకు ప్రయత్నించడమా? చంద్ర బాబు నాయుడు ను ఆయన కుమారుడిని కాపాడుకునేందుకు పత్రికా పిల్లి వండి వార్చినది కట్టు కథా ? ఈ ప్రచారా లన్నిటినీ పటాపంచల్ చేస్తూ ధన్ఖడ్ మనవాడే అని ఆరెస్ఎస్, బీజేపీ సమూహాలకు సంకేతాలు పంపేందు కు ఆయనను నాగపూర్ దసరా ఉత్సవాలకు ఆహ్వానించడమా?.

# లోపాల ఆసరాతో 'సైబర్' దోపిడీ

హైదరాబాద్ లోని ఒక నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీ (ఎన్‌బిఎఫ్‌సి) కంప్యూటర్ వ్యవస్థ లోని లోపాలను ఆసరా చేసుకుని సైబర్ నేరగాళ్లు సుమారు రూ. 3.34 కోట్లను అక్రమంగా బదిలీ చేయడం సంచలనం కలిగించింది. ఈ అక్రమ వ్యవహారం సమాచారం సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్‌కు అందిన తర్వాత కేవలం రూ. 40 లక్షలను మాత్రమే నిలిపివేయగలిగారు. కంపెనీకి చెందిన కంప్యూటర్ వ్యవస్థలు లేదా ఎపిఐలు (అప్లికేషన్ ప్రోగ్రామింగ్ ఇంటర్‌ఫేసెస్) అనుమతి లేకుండా అనుసంధానం అయి ఉండవచ్చని, లేదా వాటి లోని లోపాలను దుర్వినియోగం చేసి ఉండవచ్చని, ఆ విధంగా అనధికారికంగా డబ్బు బదిలీలు జరిగి ఉండవచ్చని భావిస్తున్నారు. ఎపిఐ అనేది రెండు సాఫ్ట్‌వేర్ వ్యవస్థలు పరస్పరం సమాచారాన్ని మార్పిడి చేసుకోవడానికి, నిర్దిష్ట పనులను నిర్వహించడానికి ఉపయోగించే సాంకేతిక మార్గం.అలాంటి వ్యవస్థ లోకి



అనధికారికంగా ప్రవేశిస్తే తగిన భద్రతా నియంత్రణలు ఉండవు సరికదా, చెల్లింపులు దుర్వినియోగమవుతాయి.ఈ ఎన్‌బిఎఫ్‌సి కంప్యూటర్ సిస్టమ్ లాగ్‌లు, ఎపిఐ లాగ్‌లు, బ్యాంకు స్టేట్‌మెంట్లు, లావాదేవీల రికార్డులు, కంపెనీ అంతర్గత నివేదికలను పోలీసులు పరిశీలిస్తున్నారు. ఈ సంఘటన నుంచి ఫైనాన్స్ కంపెనీలు, బ్యాంకులు, డిజిటల్ చెల్లింపుల సంస్థలు ఎలాంటి భద్రత పాటించాలో తెలుసుకోవలసి ఉంది. ఎపిఐ భద్రత, బహుళ స్థాయి ధ్రువీకరణ, ఒక్కసారిగా జరిగే అసాధారణ లావాదేవీలపై నిరంతర పర్యవేక్షణ , నియంత్రణ వ్యవస్థలను బలోపేతం చేయడం ముఖ్యం. ఇలాంటి సైబర్ నేరాలు ఇటీవల పెరిగాయని గూగుల్ థ్రెట్ ఇంటెలిజెన్స్ గ్రూపు నిపుణులు కొద్ది రోజుల క్రితం హెచ్చరించిన సంగతి ఇప్పుడు గుర్తు తెచ్చుకోవలసి ఉంటుంది.

ప్రముఖ కంపెనీల ఎఐ సేవల లాగిన్ వివరాలను దొంగిలించి, కార్పొరేట్ సర్వర్ల లోకి చొరబడి, వాటి కంప్యూటింగ్ సామర్థ్యాలను వినియోగించుకుంటున్నారని గూగుల్ హెచ్చరించింది. ఇక్కడ హైదరాబాద్‌లో కూడా ఎన్‌బిఎఫ్‌సి కంప్యూటర్ వ్యవస్థ లోపాలే సైబర్ నేరగాళ్లకు ఆసరా అయ్యాయి.

మీ గళం.. మా కలం..!
నమస్తే హైదరాబాద్
NAMASTHE HYDERABAD తెలుగు దిన పత్రిక RNI No: APTEL/2012/45237
మంగళవారం 27-10-2026



# ఉప్పల్ నియోజకవర్గంలోని అన్ని డివిజన్లలో తాగునీటి సమస్యల పరిష్కారానికి చర్యలు

- జలమండలి అధికారులతో సమీక్ష నిర్వహించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి



**ఉప్పల్, అక్టోబర్ 26 ( నమస్తే హైదరాబాద్):** ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని అన్ని డివిజన్లలో ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యలను పరిష్కరించి, మెరుగైన నీటి సరఫరా అందించేందుకు జలమండలి అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఈ మేరకు నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల్లో తాగునీటి సరఫరా, డ్రైనేజీ సమస్యలు, పైప్‌లైన్ లీకేజీలు, కొత్త పైప్‌లైన్ల ఏర్పాటు, పెండింగ్ పనుల పురోగతిపై జలమండలి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా డివిజన్లలో ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి ఇబ్బందులు, నీటి సరఫరాలో అంతరాయాలు, డ్రైనేజీ సమస్యలను సమీక్షించారు. సమస్యలు ఉన్న ప్రాంతాలను గుర్తించి, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తాగునీటిని సక్రమంగా సరఫరా చేయాలని స్పష్టం చేశారు. అలాగే, పెండింగ్‌లో ఉన్న జలమండలి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యల తీవ్రతను అంచనా వేయాలని సూచించారు. స్థానిక ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసుకుంటూ పనులను వేగవంతం చేయాలని తెలిపారు. ఉప్పల్ నియోజకవర్గంలోని అన్ని డివిజన్లలో తాగునీటి సరఫరా వ్యవస్థను మెరుగుపరచడంతో పాటు, డ్రైనేజీ సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించాలని పేర్కొన్నారు. మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా తాగునీరు, డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ, పనుల్లో జాప్యం లేకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో జలమండలి జీఎం సంతోష్ కుమార్, మాజీ కార్పొరేటర్లు జెర్రిపోతుల ప్రభుదాస్, దేవేందర్ రెడ్డి, బి ఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, గంధం నాగేశ్వరరావు, సాయి జన్ శేఖర్, బిఆర్ఎస్ నాయకులు అన్య బాలకృష్ణ మాస శేఖర్ పాల్గొన్నారు.

# అట్టడుగు వర్గాలకు జీవనోపాధి కల్పిస్తున్న వంశీధర్ రావు

- కేఆర్ఆర్ ఫౌండేషన్ ద్వారా నిరుద్యోగులకు, మహిళలకు అండ
- జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రముఖ చిత్రకారుడు రుస్తుం




**సిద్దిపేట జిల్లా ప్రతినిధి, / సయ్యద్ జహీర్ / అక్టోబర్ 26 (నమస్తే హైదరాబాద్):** నిరుద్యోగులకు, అట్టడుగు వర్గాలకు అండగా నిలుస్తూ జీవనోపాధి కల్పించే కార్యక్రమాలు నిర్వహి స్తున్న భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) యువ నాయకుడు కల్వకుంట్ల వంశీధర్ రావు సేవలు అభినందనీయమని ప్రముఖ చిత్రకారుడు రుస్తుం అన్నారు. కల్వకుంట్ల వంశీధర్ రావు జన్మదినాన్ని పురస్కరించుకుని తెలంగాణ అస్తిత్వానికి ప్రతీకగా నిలిచిన రుస్తుం ఆర్ట్ గ్యాలరీలో ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కల్వకుంట్ల రంగారావు పేరుతో కేఆర్ఆర్ ఫౌండేషన్‌ను స్థాపించి, దాని ద్వారా ప్రజాహిత కార్యక్రమాలు నిర్వహిస్తున్న వంశీధర్ రావు పలువురికి ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నారని పేర్కొన్నారు. నిరుద్యోగులకు డ్రైవింగ్ లైసెన్సులు అందించడం, మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్లు పంపిణీ చేయడం వంటి కార్యక్రమాల ద్వారా వారి స్వయం ఉపాధికి తోడ్పడు తున్నారని కొనియాడారు. సమాజంలోని అట్టడుగు వర్గాల అభ్యున్నతికి, మహిళల ఆర్థిక స్వావలంబనకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని తెలిపారు. ఈ సందర్భంగా వంశీధర్ రావుకు రంగులమయమైన జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆయన మరిన్ని ప్రజాసేవా కార్యక్రమాలు చేపట్టి పేదలకు అండగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ చిత్రకారుడు రుస్తుం, ఆర్ఏఎఫ్ అధ్యక్షురాలు జులేఖా రుస్తుం తదితరులు పాల్గొని వంశీధర్ రావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# వయోవృద్ధుల డే కేర్ సెంటర్ ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తాం

- టస్కా చిల్కానగర్ శాఖకు సహకారం అందిస్తాం: ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ ఆనంద్ కుమార్



**చిల్కానగర్, అక్టోబర్ 26 ( నమస్తే హైదరాబాద్):** చిల్కానగర్ డివిజన్‌లో వయోవృద్ధుల సంక్షేమం కోసం తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ (టస్కా) ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న డే కేర్ సెంటర్‌కు అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేస్తామని ఉప్పల్ జోన్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్ ఆనంద్ కుమార్ హామీ ఇచ్చారు. టస్కా చిల్కానగర్ శాఖకు ప్రభుత్వపరంగా అందించాల్సిన సహాయ సహకారాల కోసం కృషి చేస్తామని తెలిపారు. సోమ వారం టస్కా చిల్కానగర్ శాఖ అధ్యక్షుడు బొమ్మగాని దాస్ గౌడ్ నేతృత్వంలోని ప్రతినిధి బృందం ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ ఆనంద్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసింది. ఈ సందర్భంగా చిల్కానగర్ శాఖ ఏర్పాటుకు సంబంధించిన నియామక పత్రాలు, ఎన్నికల ధ్రువీకరణ పత్రాలను ఆయనకు అందజేశారు. చిల్కానగర్ ప్రాంతంలోని వయోవృద్ధులు ప్రశాంతమైన, ఆహ్లాదకరమైన వాతావరణంలో సమయం గడిపేందుకు అవసరమైన సౌకర్యాలతో కూడిన డే కేర్ సెంట ర్‌ను ఏర్పాటు చేయాలని ప్రతినిధి బృందం కోరింది. ఈ కేంద్రం నిర్మాణానికి ప్రభుత్వ నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేస్తూ వినతిపత్రాన్ని సమర్పించింది. వినతిపై సానుకూలంగా స్పందిం చిన డిప్యూటీ కమిషనర్, వయోవృద్ధుల సంక్షేమానికి టస్కా చేస్తున్న కృషిని అభినందించారు. డే కేర్ సెంటర్ ఏర్పాటుకు అవసరమైన ప్రతిపాదనలను సిద్ధం చేసి, ప్రభుత్వ సహకారం అందేలా కృషి చేస్తామని పేర్కొన్నారు. అనంతరం టస్కా చిల్కానగర్ శాఖ ప్రతినిధులు డిప్యూటీ కమిషనర్ ఆనంద్ కుమార్‌ను ఘనంగా సన్మానించి, వయోవృద్ధుల సంక్షేమానికి సహకరిస్తామని హామీ ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా శాఖ అధ్యక్షుడు బొమ్మగాని దాస్ గౌడ్ మాట్లాడుతూ, చిల్కానగర్ ప్రాంతంలోని సీనియర్ సిటిజన్లకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించడంతోపా టు, వారి శారీరక, మానసిక ఆరోగ్యానికి తోడ్పడేలా డే కేర్ సెంటర్‌ను అభివృద్ధి చేయడమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. వయోవృద్ధులు ఒంటరితనాన్ని అధిగమించి, తోటి వారితో కలిసి ఆనందంగా గడిపేందుకు ఇటువంటి కేంద్రాలు ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టస్కా చిల్కానగర్ శాఖ ప్రధాన కార్యదర్శి బోడ విద్యాసాగర్, సలహాదా రులు పెండెం నాగార్జున, రామ్ చర్ల బలరాం, ఉపాధ్యక్షుడు దేవల్ల పురుషోత్తం, కార్యవర్గ సభ్యులు దండు అంజయ్య, సుధాకర్ రెడ్డి, మైల ఐలయ్య, కృష్ణ, మహమ్మద్ తాహిర్, శ్రీరామ్ మల్లేష్ పాల్గొన్నారు.

# నవంబర్ 1న చలో ఢిల్లీ కార్యక్రమానికి కాంగ్రెస్ శ్రేణులు భారీగా తరలిరావాలి

--- హబ్సిగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంది శ్రవణ్ కుమార్ రెడ్డి



**హబ్సిగూడ, అక్టోబర్ 26 ( నమస్తే హైదరాబాద్):** కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ, ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)కు వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నవంబర్ 1వ తేదీన నిర్వహించనున్న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని హబ్సిగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కంది శ్రవణ్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు. ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో నిర్వహించనున్న ఈ నిరసన కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని ఆయన కోరారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టడంతో పాటు, ప్రజాస్వామ్య పరిరక్షణకు కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న పోరాటంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ఈ ఉద్యమానికి నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేసి, చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కంది శ్రవణ్ కుమార్ రెడ్డి కోరారు.

# పెండింగ్ కేసుల పరిష్కారంలో జాప్యం వద్దు

**ఎస్సీ, ఎస్టీ, పోక్సో కేసుల దర్యాప్తును సకాలంలో పూర్తి చేయాలి**

**సిద్దిపేట ఏసీపీ కార్యాలయ తనిఖీలో పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్ ఆదేశాలు**



**సిద్దిపేట జిల్లా ప్రతినిధి, / సయ్యద్ జహీర్ / అక్టోబర్ 26 (నమస్తే హైదరాబాద్):** పెండింగ్ కేసుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఎస్సీ, ఎస్టీ, పోక్సో కేసులతో పాటు తీవ్రమైన నేరాలకు సంబంధించిన దర్యాప్తును నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని సిద్దిపేట పోలీస్ కమిషనర్ సాధన రష్మీ పెరుమాళ్ అధికారులను ఆదేశించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా సోమవారం ఆమె సిద్దిపేట ఏసీపీ కార్యాలయాన్ని సందర్శించి క్షుణ్ణంగా తనిఖీ చేశారు. కార్యాలయంలోని వివిధ రికార్డులు, కేసు దస్త్రాలను పరిశీలించి, పెండింగ్ కేసుల పురోగతి, వాటి ప్రస్తుత స్థితిగతులు, రికార్డుల నిర్వహణ, కార్యాలయ ప్రాంగణం పరిశుభ్రతపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం సిద్దిపేట ఏసీపీ రవీందర్ రెడ్డికి పలు సూచనలు చేశారు. కేసుల దర్యాప్తులో నాణ్యతకు ప్రాధాన్యమివ్వాలని, నిర్దేశిత గడువులోగా దర్యాప్తు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. కార్యాలయంలోని రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరిస్తూ క్రమపద్ధతిలో భద్రపరచాలని, కార్యాలయ నిర్వహణలో ఐదు సూత్రాల విధానమైన '5ఎస్'ను తప్పనిసరిగా అమలు చేయాలని సూచించారు.

**ఫిర్యాదుదారుల సమస్యల పరిష్కారమే ప్రాధాన్యం**

పోలీసు కార్యాలయానికి వచ్చే ప్రతి ఫిర్యాదుదారుడితో ఓపికగా మాట్లాడి, వారి సమస్యలను పూర్తిగా తెలుసుకోవాలని సీపీ సూచించారు. బాధితుల ఫిర్యాదులపై తక్షణమే స్పందిస్తూ, సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజలకు పోలీసులపై నమ్మకం పెరిగేలా అధికారులు బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని స్పష్టం చేశారు. ఈ తనిఖీలో సిద్దిపేట ఏసీపీ రవీందర్ రెడ్డితో పాటు సిద్దిపేట టూ టౌన్ ఇన్‌స్పెక్టర్ మురళి, త్రీ టౌన్ ఇన్‌స్పెక్టర్ లక్ష్మీబాబు, సిద్దిపేట రూరల్ ఇన్‌స్పెక్టర్ విద్యాసాగర్, సీసీఆర్బీ ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# అమరవీరుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలి

- పోలీసు అమరవీరులకు నివాళిగా సిద్దిపేటలో భారీ సైకిల్ ర్యాలీ
- వందకు పైగా సైకిళ్లతో పట్టణ ప్రధాన వీధుల్లో ర్యాలీ
- ర్యాలీలో పాల్గొన్న పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్





**సిద్దిపేట జిల్లా ప్రతినిధి, / సయ్యద్ జహీర్ / అక్టోబర్ 26 (నమస్తే హైదరాబాద్):** దేశ రక్షణ, ప్రజల భద్రత కోసం తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా విధులు నిర్వహించి అమరులైన పోలీసుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని సిద్దిపేట పోలీస్ కమిషనర్ సాధన రష్మీ పెరుమాళ్ పిలుపునిచ్చారు. పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా సోమవారం సిద్దిపేట పట్టణంలో భారీ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో ప్రారంభమైన ఈ ర్యాలీని పోలీస్ కమిషనర్ సాధన రష్మీ పెరుమాళ్ జెండా ఊపి ప్రారంభించారు. ఆమె స్వయంగా సైకిల్‌పై ర్యాలీలో పాల్గొని, చివరి వరకు కొనసాగడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. వందకు పైగా సైకిళ్లతో సాగిన ఈ ర్యాలీలో వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థినీ విద్యార్థులు, పోలీసు అధికారులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ ప్రజల రక్షణ కోసం పోలీసులు రాత్రింబవళ్లు నిర్విరామంగా నిర్వహించే విధులను ప్రజలకు తెలియజేయడంతో పాటు, విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన అమరవీరుల స్ఫూర్తిని భావితరాలకు అందించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. అమరవీరుల త్యాగాలను గుర్తుచేసుకుంటూ వారికి తగిన గౌరవం ఇవ్వడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.

**ప్రధాన వీధుల గుండా సాగిన ర్యాలీ**

ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానం నుంచి ప్రారంభమైన సైకిల్ ర్యాలీ ముస్తాబాద్ చౌరస్తా, విక్టర్ చౌరస్తా మీదుగా సిద్దిపేట పాత బస్టాండ్ చౌరస్తా వరకు కొనసాగింది. పట్టణ ప్రధాన వీధుల గుండా సాగిన ర్యాలీ ప్రజల్లో పోలీసు అమరవీరుల త్యాగాలపై అవగాహన కల్పించింది. ర్యాలీని అనుసరిస్తూ పోలీసు అధికారులు, సిబ్బంది ద్విచక్ర వాహనాలపై పాల్గొని అమరవీరులకు నివాళులర్పించారు. ఇలాంటి ప్రజాహిత కార్యక్రమాలు పోలీసు అమరవీరుల త్యాగాలను ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలపడమే కాకుండా, పోలీసు వ్యవస్థకు ప్రజలకు మధ్య అనుబంధాన్ని మరింత బలోపేతం చేస్తాయని సీపీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ (అడ్మిన్) కుశాల్కర్, అదనపు డీసీపీ సుభాష్ చంద్రబోస్, సిద్దిపేట పట్టణ ఇన్‌స్పెక్టర్లు, ఎస్ఐలు, వివిధ పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు, పోలీసు సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ట్రస్మా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా జితేందర్ తేజ్వాని ఎన్నిక



**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి న్యూస్ :** ట్రస్మా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా జితేందర్ తేజ్వాని ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన ట్రస్మా ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. విద్యారంగ అభివృద్ధికి, ప్రైవేట్ పాఠశాలల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. పాఠశాలల యాజమాన్యాలు ఎదుర్కొంటున్న సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ట్రస్మా బలోపేతానికి, విద్యారంగ అభివృద్ధికి అందరినీ కలుపుకొని ముందుకు సాగుతానని ఆయన అన్నారు.

# గీతం విద్యార్థుల నైపుణ్యాభివృద్ధికి పెద్దపీట

**మూడు ప్రత్యేక విభాగాల ద్వారా విద్యార్థులకు కెరీర్ మద్దతును బలోపేతం చేస్తుంది**

**పఠాన్ చెరు /నమస్తే హైదరాబాద్ అక్టోబర్ 26:-** రోజురోజుకూ మారిపోతున్న సాంకేతికతకు అనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్ది, భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా తర్ఫీదు ఇచ్చి, వారి నైపుణ్యాభివృద్ధికి గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం పెద్దపీట వేస్తోంది. గీతం వృత్తి సలహా కేంద్రం (జీసీజీసీ)లోని శిక్షణ, మార్గదర్శకత్వం, వృత్తి సలహాల (టీఎంసీజీ) విభాగం కింద తన విద్యార్థి సహాయక సేవలను మరింత బలోపేతం చేసింది. ఇప్పుడు ప్రత్యేక బృందాలు శిక్షణ, మెంటరింగ్, ప్రత్యామ్నాయ కెరీర్ మార్గదర్శకత్వాన్ని నిర్వహిస్తున్నాయి.గీతం మూడు ప్రాంగణాలలో ప్రత్యేక సంప్రదింపు వ్యక్తులను నియమించడం ద్వారా కేంద్ర శిక్షణ, మార్గదర్శకత్వం, వృత్తి సలహాల బృందాన్ని బలోపేతం చేస్తున్నామని, తద్వారా విద్యార్థులు వారి విద్యా, వృత్తి ప్రయాణంలోని ప్రతి దశలో స్థిరమైన, సుసంఘటిత మద్దతును పొందేలా చూస్తున్నట్టు టీఎంసీజీ డైరెక్టర్ డాక్టర్ రోజీనా మాథ్యూ వెల్లడించారు.శిక్షణ, సామర్థ్య అభివృద్ధి (టీసీడీ) విభాగం, కంపెనీ-నిర్దిష్ట శిక్షణ, గ్లోబల్ సర్టిఫికేషన్లు, ఏఐ-ఆధారిత ప్రాక్టీస్ ప్లాట్ ఫారాలు, జీసీజీసీ క్రెడిట్ కోర్సులు, నిపుణుల నేతృత్వంలోని నైపుణ్యాభివృద్ధి సెషన్లు, కోక్యూబ్స్, సీటీ3 అసెస్ మెంట్లు, హ్యాకథాన్ల ద్వారా విద్యార్థులను పరిశ్రమకు సిద్ధం చేయడంపై దృష్టి సారిస్తుందని డాక్టర్ రోజీనా తెలియజేశారు.

కెరీర్ కౌన్సెలింగ్, మెంటరింగ్ (సీసీఎం) విభాగం, విద్యార్థులు సరైన నిర్ణయాలు తీసుకోవడంలో సహాయ పడటానికి అధ్యాపకులు, నిపుణుల మార్గదర్శకత్వం, కెరీర్ కౌన్సెలింగ్, బలాలు, ఆసక్తులను గుర్తించడం, వ్యక్తిగతీకరించిన కెరీర్ ప్రణాళికను అందిస్తుందన్నారు.ప్రత్యామ్నాయ కెరీర్ సేవలు (ఏసీఎస్) విభాగం, విద్యార్థులకు సంప్రదాయ ప్రాంగణ నియామకాలకు మించిన మార్గాల వైపు మార్గనిర్దేశం చేస్తుందని తెలిపారు. వీటిలో విదేశీ విద్య, క్యాట్, గేట్, ఐఐటీ జామ్, జీపాట్, సీఎస్ఐఆర్ నీట్ వంటి పోటీ పరీక్షలు, యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్, ఇతర ప్రభుత్వ ఉద్యోగాలు, రక్షణ రంగ ఉద్యోగాలు వంటివి ఉన్నాయని డాక్టర్ రోజీనా పేర్కొన్నారు.ప్రతి విభాగానికి కేంద్ర సమన్వయకర్తలను నియమించామని, అసిస్టెంట్ డైరెక్టర్లుగా ఆర్. సంపత్ కుమార్, ఎ.ఎస్. పద్మజ, అసిస్టెంట్ మేనేజర్ గా జి. విష్ణుప్రియలు శిక్షణ, సామర్థ్య అభివృద్ధి కార్యకలాపాలను సమన్వయం చేస్తారని తెలిపారు. డిప్యూటీ డైరెక్టర్ గా ప్రొఫెసర్ పి.సరిత, డిప్యూటీ మేనేజర్ గా రంజనా ఫెర్నాండో కెరీర్ కౌన్సెలింగ్, మెంటరింగ్ విభాగానికి నాయకత్వం వహిస్తారన్నారు. డిప్యూటీ డైరెక్టరుగా డాక్టర్ బి. రవికాంత్ ప్రత్యామ్నాయ కెరీర్ సేవలు విభాగానికి అధిపతిగా ఉంటారని తెలిపారు. విద్యార్థులు సరైన సహాయాన్ని సులభంగా పొందేందుకు, విశ్వవిద్యాలయ మూడు ప్రాంగణాలలో క్యాంపస్-స్థాయి సంప్రదింపు వ్యక్తులను కూడా నియమిం చామని, వీరు కేంద్ర బృందంతో కలిసి పనిచేస్తారని డాక్టర్ రోజీనా వివరించారు.ప్రతి విద్యార్థికి అందుబాటులో ఉండే, వ్యక్తిగతీకరించిన, సమగ్రమైన కెరీర్ మద్దతును అందించాలనే తమ నిబద్ధతను ఈ కార్యక్రమం ప్రతిబింబిస్తుందని టీఎంసీజీ డైరెక్టర్ డాక్టర్ రోజీనా మాథ్యూ పేర్కొన్నారు.

# ప్రజావాణి అర్జీలను వెంటనే పరిష్కరించాలి

**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి**



**మేడ్చల్ జిల్లా (నమస్తే హైదరాబాద్ ) :** ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన అర్జీలను ఏమాత్రం ఆలస్యం చేయకుండా నిబంధనల ప్రకారం వెంటనే పరిష్కరించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డిఅధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి అర్జీదారుల నుండి వినతులను స్వీకరించారు. ప్రజావాణి కార్యక్రమంలో రెవెన్యూ, పంచాయతీ రాజ్, సివిల్ సప్లైస్, మున్సిపల్ తదితర శాఖలకు సంబంధించి మొత్తం 133 దరఖాస్తులు ప్రజల నుండి స్వీకరించినట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన బాధితుల సమస్యలకు ప్రాధాన్యతనిచ్చి వేగంగా పరిష్కారం చూపాలని అధికారులకు సూచించారు. స్వీకరించిన దరఖాస్తులపై తీసుకున్న చర్యల వివరాలను ఆన్ లైన్ లో వెంట వెంట నమోదు చేయాలని సంబంధిత అధికారులకు అదనపు కలెక్టరు సూచించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ మాలతి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇంకుడు గుంతలే శాశ్వత పరిష్కారమా?

- **చెరువుల పునరుద్ధరణ మాటేమిటి**
- **నదీ జలాలతో చెరువులు నింపాలి**
- **వాగులు, వంకలు, బావులను కాపాడాలి**
- **సర్పంచ్ తీగల పరశురాములు**



**జనగాం జిల్లా, దేవర్పుల (నమస్తే హైదరాబాద్ ):** జనగాం జిల్లా దేవరుప్పుల మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన సర్పంచ్ తీగల పరుశురాములు రాష్ట్రంలో ఎల్ నినో ప్రభావంతో ఏర్పడిన నీటి సంక్షోభం పై మాట్లాడుతూ ఒకప్పుడు తెలంగాణలో చెరువులు ఎంతో లోతుగా ఉండేవని, రెండు మూడు తాటి చెట్ల లోతు ఉన్న చెరువుల గురించి పెద్దలు చెప్పేవారని మనం వింటుంటాం. కాకతీయుల కాలం నుంచి నిజాం పాలన వరకు నిర్మించిన అనేక చెరువులు మన గ్రామీణ నీటి వ్యవస్థకు ఆధారంగా నిలిచాయి.కానీ కాలక్రమేణా అనేక చెరువులు పూడికతో నిండిపోయాయి. మరికొన్ని ఆక్రమణలకు గురయ్యాయి. వర్షపు నీటిని నిల్వ చేసే సామర్థ్యం తగ్గిపోయింది. ప్రతి గ్రామంలో ఇంకుడు గుంతలు నిర్మించడం అవసరమే. అయితే వాటితోపాటు శతాబ్దాలుగా మనకు నీటిని అందించిన చెరువుల పునరుద్ధరణకు కూడా సమాన ప్రాధాన్యత ఇవ్వాలి. చెరువుల్లో పేరుకుపోయిన పూడికను సకాలంలో తొలగించాలి. చెరువుల ఆక్రమణలను గుర్తించి, చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలి.వాగులు, వంకల సహజ ప్రవాహ మార్గాలను పరిరక్షించాలి.నదీ జలాలను అందుబాటులో ఉన్న నీటి వనరులు, సాగునీటి అవసరాలకు అనుగుణంగా చెరువులకు మళ్లించే అవకాశాలను పరిశీలించాలి.గ్రామాల్లోని బావులు, కుంటలు, ఇతర సంప్రదాయ నీటి వనరులను పునరుద్ధరించాలి. ఒక ముఖ్యమైన ప్రశ్న. దశాబ్దాలుగా ఉన్న చెరువుల సామర్థ్యాన్ని పెంచడానికి, పూడిక తొలగించడానికి, ఆక్రమణలను అరికట్టడానికి ప్రభుత్వాలు ఎంతవరకు కృషి చేశాయి? ఎక్కడైనా నిర్లక్ష్యం జరిగితే దానికి బాధ్యులెవరు?ఇంకుడు గుంతలు మాత్రమే కాదు. చెరువుల పునరుద్ధరణ, వర్షపు నీటి నిల్వ, భూగర్భ జలాల పెంపుదల కలిసినప్పుడే దీర్ఘకాలిక నీటి భద్రత సాధ్యమవుతుంది.మన పూర్వీకులు నిర్మించిన నీటి వనరులను కాపాడుకోవడం మన బాధ్యత. నీటిని నిల్వ చేసే సంప్రదాయాన్ని తిరిగి బలోపేతం చేద్దాం.చెరువులు పూడికలు తీయకుండా ఉద్దేశ పూర్వకంగానే గత సీమాంధ్ర పాలకుల ట్రాప్(ఉచ్చు)ఇంకుడు గుంతలు.ఇంకా మనం అదే ఉచ్చులో ప్రవాహాలు,ప్రవహించే నదులలో, వాగులలో,కాలువలలో నదులలలో, చెరువులో పట్టాలి చాపలను (నీటి గుంతలలో కాదు)అని సర్పంచ్ తెలిపారు. రాష్ట్రంలో ఎల్ నినో ప్రభావంతో వర్షాలు పడక భూగర్భ జలాల స్థాయిలు తగ్గి బోర్లు ఎండిపోయాయనీ ప్రభుత్వాలు ఇలాంటి పరిస్థితులు రాకుండా ఉండాలంటే వాగులు వంకలు పారె సమయంలో ఏటి కాల్వలను పునరుద్ధరించి చెరువులను నీటి ప్రవాహం తో నింపితే భవిష్యత్తు లో నీటి ఎద్దడి లేకుండా వ్యవసాయ పంటలకు నీరందించే విధంగా చెరువులు రైతులను ఆదుకుంటాయని తెలిపారు..

# దేవాదుల నీళ్ల కోసం ప్రశ్నిస్తే బీజేపీ నాయకుల మీద కేసుల ..!

- **ఎన్ని కేసులు పెట్టినా నీళ్లు వచ్చేదాకా ఎమ్మెల్యేను వదిలిపెట్టం**
- **రైతుల కోసం ఎంతవరకైనా పోరాడుతాం**
- **బిజెపి నాయకులు సృజన్ కుమార్**



**జనగాం జిల్లా దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్ )**దేవరుప్పుల మండల కేంద్రంలోని బిజెపి పార్టీ కార్యాలయంలోబస్వ భాస్కర్ ఆధ్వర్యంలో సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా భాగాల నవీన్ రెడ్డి చింత సృజన్ కుమార్ హాజరైనారు ఈ సందర్భంగా మాట్లాడుతూ మేము శనివారం రోజు శాంతియుతంగా దేవాదుల నీళ్ల కోసం ధర్నా చేస్తే దేవరుప్పుల బీజేపీ మండల నాయ కులు13మంది మీద కేసులు పెట్టడం జరిగింది. మీరు ఎన్ని కేసులు పెట్టిన ఈ ప్రాంత రైతుల పట్ల మేము మా పార్టీ పోరాటం చేస్తామని అన్నారు.మా నాయకుడు లేగ రామ్మోహన్ రెడ్డి స్వాయాన వ్యవసాయం చేస్తున్న రైతు మా నాయకుడు రైతుల కష్టాలు తెలిసిన వ్యక్తి. నీళ్లు వచ్చేదాకా ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి వదిలిపెట్టమని హెచ్చరించారు.పాలకుర్తి నియోజకవర్గంలో బీజేపీ కార్యకర్తలు నాయకులు. ఎమ్మెల్యేను అడుగు అడుగున అడ్డుకుంటామని అన్నారు. కాంగ్రెస్ నాయకులు శనివారం పత్రిక విలేకరుల సమావేశంలోవారు మాట్లాడుతూ మా నాయకుడు లేగ రామ్మోహన్ రెడ్డి మీద అనవసర ఆరోపణలు చేశారు. మా ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి దగ్గర డబ్బులు తీసుకున్నారు అని మాట్లాడినారు వారికి మా యొక్క సవాలు మీకు దమ్ము ఉంటే గురువారం రోజు ఉదయం 11 గంటలకు మేము. మా నాయకుడిని తీసుకొని పాలకుర్తి నియోజకవర్గ కేంద్రం నడి బొడ్డున ఉన్న అతి పురాతనమైన దేవాలయం శివాలయంకు వస్తున్నాం. మీరు మీ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి నీ తీసుకొని బహిరంగ చర్చకు రండి మీరు మీ నాయకులు ఎంత మంది వచ్చినా మేము బహిరంగ చర్చకు సిద్ధం అని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి దుంపల సంపత్,గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షులు లకవత్ రవి, ఎండోమెంట్ కన్వీనర్ ఈర్ల రాజు, ఎండోమెంట్ కో కన్వీనర్ భాషిపాక సుధాకర్,బస్వ మహేష్,బస్వ రమేష్, కాసాని సత్తయ్య, వేల్పుల దేవరాజు, భాషిపాక కొండయ్య,అజయ్, అమరేందర్,మూడ అన్వేష్, తిమ్మాపురం,అనిల్ ,తదితరులు, పాల్గొన్నారు.

# ఘనంగా తుంగతుర్తి రవి జన్మదిన వేడుకలు

- **శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు, అభిమానులు**
- **నోటు పుస్తకాలు, పెన్నులు బహుమతిగా అందించారు**
- **తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు**
- **మేడిపల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, తుంగతుర్తి రవి**





**మేడిపల్లి (నమస్తే హైదరాబాద్):** మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని మేడిపల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, ఆర్ వి ఫౌండేషన్ చైర్మన్ తుంగతుర్తి రవి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలలో మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు , మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్,రాష్ట్ర నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్,జిల్లా ఉపాధ్యక్షులు మహేష్ గౌడ్,జిల్లా కమిటీ సభ్యులు,పలు డివిజన్ ల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, వ్యాపార ప్రముఖులు, డివిజన్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని తుంగతుర్తి రవిని ఘనంగా సన్మానించి, కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా నోటు పుస్తకాలు, పెన్నులు బహుమతిగా ఇచ్చారు. ఈ సందర్భంగా తుంగతుర్తి రవి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాల తో, సుఖ సంతోషాలతో ఉండి రాజకీయ, వ్యాపార రంగంలో మరింత ఉన్నత శిఖరాలకు చేరుకొని ప్రజలకు మరింత మెరుగైన సేవలు చేయాలని ఆకాంక్షించారు. అనంతరం తుంగతుర్తి రవి మాట్లాడుతూ తన జన్మదిన సందర్భంగా ప్రత్యక్షంగా, సోషల్ మీడియా మాధ్యమం ద్వారా, శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞ తలు తెలుపుతూ తన కోరిక మేరకు నోటు పుస్తకాలు, పెన్నులు, పెన్సిల్లు, బహుమతిగా అందించిన కాంగ్రెస్ నేతలకు ,కార్య కర్తలకు, మేడిపల్లి ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# మసీదుబండ 100 అడుగుల రహదారిపై అక్రమ నిర్మాణాలు!

- **నిబంధనలు ఉల్లంఘించిన భవనాలపై చర్యలు తీసుకోవాలి..**
- **జీహెచ్ఎంసీ అధికారులకు మసీదుబండ ప్రజలు ఫిర్యాదు**




**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి న్యూస్ :** సర్వే నంబర్ 169 పరిసరాల్లో జరుగుతున్న భవన నిర్మాణాలపై సంబంధిత అధికారులు తక్షణమే విచారణ జరిపి చర్యలు తీసు కోవాలని మసీదుబండ ప్రజలు శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ కు పిర్యాదు చేసారు.ఈ సందర్భంగా భవన నిర్మాణ అను మతులు, రహదారి వెడల్పు, సెల్లార్ పార్కింగ్ తదితర నిబంధ నలు పాటిస్తున్నారా లేదా అనే అంశాలను పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హెచ్‌సీయూ బస్ డిపో నుంచి బొటానికల్ గార్డెన్ వైపు వెళ్లే మార్గంలోని నిర్మాణాల విషయంలో రహదారి విస్తీర్ణం, భవనాల నిర్మాణ అనుమతులు, పార్కింగ్ సదుపాయాలపై సందేహాలు ఉన్నాయని ఫిర్యాదులో పేర్కొన్నారు. కొన్ని నిర్మాణాల్లో నిబంధనలకు విరుద్ధంగా పనులు జరుగుతున్నాయన్న ఆరోపణలపై క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టాలని కోరారు.జీహెచ్ఎంసీ అధికారులు సంబంధిత రికార్డులను పరిశీలించి, అనుమతులకు విరుద్ధంగా నిర్మాణాలు జరిగినట్లు తేలితే చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. రహదారి విస్తరణకు ఆటంకం కలగకుండా, ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని కోరారు.అధికారులు స్పందించాలి: ఫిర్యాదులో పేర్కొన్న నిర్మాణాలపై సమగ్ర విచారణ జరిపి, ఉల్లంఘనలు నిర్ధారణ అయితే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదుదారులు డిమాండ్ చేశారు. ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని సంబంధిత శాఖ అధికారులు తక్షణమే స్పందించాలని కోరారు.

మీ గళం.. మా కలం..!
నమస్తే హైదరాబాద్
NAMASTHE HYDERABAD
తెలుగు దిన పత్రిక
RNI No: APTEL/2012/45237
మంగళవారం 27-10-2026



# మాదాపూర్‌లో వ్యభిచార ముఠా గుట్టురట్టు

**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి న్యూస్ :**
మాదాపూర్ పరిధిలోని ఓ సర్వీస్ అపార్ట్‌మెంట్‌లో వ్యభిచారం నిర్వహిస్తున్న ముఠాను మాదాపూర్, కూకట్‌పల్లి స్పెషల్ ఆపరేషన్ టీమ్ పోలీసులు సంయుక్తంగా గుర్తించారు. చంద్రనాయక్ తండాలోని అపార్ట్‌మెంట్‌పై దాడులు నిర్వహించి, ముగ్గురు ఉజ్బెకిస్థాన్ మహిళలను అదుపులోకి తీసుకున్నారు. విదేశీ మహిళలు సరైన పాస్‌పోర్టు, వీసా పత్రాలు లేకుండా నేపాల్ మీదుగా భారత్‌లోకి ప్రవేశించినట్లు ప్రాథమిక విచారణలో గుర్తించినట్లు పోలీసులు వెల్లడించారు.పోలీసుల వివరాల ప్రకారం.. మాదాపూర్ పరిధిలోని చంద్రనాయక్ తండాలో ఉన్న సర్వీస్ అపార్ట్‌మెంట్‌లో అనుమానాస్పద కార్యకలాపాలు జరుగుతున్నట్లు సమాచారం అందింది. దీంతో మాదాపూర్, కూకట్‌పల్లి ఎస్‌వోటీ బృందాలు సంయుక్తంగా తనిఖీలు చేపట్టాయి. ఈ క్రమంలో అపార్ట్‌మెంట్‌లోని 204వ నంబరు గదిలో ఉన్న ముగ్గురు ఉజ్బెకిస్థాన్ మహిళలను గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద పాస్‌పోర్టు, వీసా పత్రాలు లేవని పోలీసులు గుర్తించారు.ఢిల్లీకి చెందిన నాయక్ అనే వ్యక్తి ఈ మహిళలను హైదరాబాద్‌కు తీసుకువచ్చి వ్యభిచార కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది.



ప్రధాన నిందితుడిగా గుర్తించిన నాయక్‌పై కేసు నమోదు చేశారు. ప్రస్తుతం అతడు పరారీలో ఉండటంతో అతని ఆచూకీ కోసం ప్రత్యేక బృందాలు గాలిస్తున్నాయి. మహిళలను హైదరాబాద్‌కు తీసుకురావడంలో మరెవరైనా సహకరించారా ? ఈ వ్యవహారంలో ఇతర వ్యక్తుల ప్రమేయం ఉందా ? అనే కోణాల్లోనూ దర్యాప్తు కొనసాగిస్తున్నారు.అదుపులోకి తీసుకున్న ముగ్గురు మహిళలను చట్టపరమైన ప్రక్రియ అనంతరం కోర్టు ద్వారా స్వదేశానికి తరలించేందుకు చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు. విదేశీ పౌరుల ప్రవేశం, వీసా నిబంధనల ఉల్లంఘనకు సంబంధించిన అంశాలను కూడా పరిశీలిస్తున్నారు. దర్యాప్తులో వెలుగుచూసే వివరాల ఆధారంగా తదుపరి చర్యలు తీసుకోనున్నారు.ఈ ఘటన నేపథ్యంలో సర్వీస్ అపార్ట్‌మెంట్ల నిర్వాహకులకు పోలీసులు హెచ్చరిక జారీ చేశారు. గదులను అద్దెకు ఇచ్చే ముందు కస్టమర్ల గుర్తింపు పత్రాలను తప్పనిసరిగా తనిఖీ చేయాలని, వారి వివరాలను నిబంధనల ప్రకారం నమోదు చేసుకోవాలని సూచించారు. అనుమానాస్పద కార్యకలాపాలు గుర్తిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని స్పష్టం చేశారు. నగరంలో సర్వీస్ అపార్ట్‌మెంట్లు, హోటళ్లు, ఇతర తాత్కాలిక వసతి కేంద్రాల్లో నిబంధనల అమలు కీలకమని పోలీసులు పేర్కొన్నారు.

# విద్యుత్ సరఫరాకు తక్షణ చర్యలు చేపట్టాలి

**- రాష్ట్ర రావాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**





**సిద్దిపేట జిల్లా ప్రతినిధి, / సయ్యద్ జహీర్ / అక్టోబర్ 26 (నమస్తే హైదరాబాద్):**
ఇప్పటికే అడుగంటిన భూగర్భ జలాలవల్ల ఈత, తాటిచెట్ల నుండి కల్లు అంతంతామాత్రన రావడంతో, సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం కొండపాక మండల పరిధిలోని జప్తి నాచారం గ్రామానికి చెందిన గౌడ కులస్థులకు ఉపాధి కోల్పోయే ప్రమాదం ఉందని, గౌడ కులస్థులు చెట్లను రక్షించుకొనే దిశలో ఉండేందుకు సోమవారం సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ ఐఎన్టియూసి అధ్యక్షులు వడ్లకొండ రవీందర్ గౌడ్ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ దృష్టికి తీసుకుపోయారు. ఆయన వెంటనే స్పందించి సిద్దిపేట జిల్లా విద్యుత్ శాఖ సూపరిండెంట్ అధికారితో మాట్లాడి ఈత వానంకు సరిపడు విద్యుత్ స్థంబాలను ఏర్పాటు చేసి విద్యుత్ సరఫరా అందించి గౌడ కులస్థులను ఆదుకోవాలని ఆదేశించారు. మంత్రి తక్షణమే స్పందించి ఆదేశించినందుకు జప్తినాచారం గౌడ సంఘం నాయకులు కృతజ్ఞతాభివందనాలు తెలిపారు. అదేవిదంగా సహకరించిన విద్యుత్ అధికారులకు ధన్యవాదములు తెలియజేశారు.

# రైతు ఆత్మహత్య బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలి

- **పెండింగ్ విచారణలు 15 రోజుల్లో పూర్తి చేస్తాం**
- **జిల్లా కలెక్టర్ కట్టా హైమావతి**
- **బాధిత కుటుంబాలతో కలిసి కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసిన రైతు స్వరాజ్య వేదిక ప్రతినిధులు**

**సిద్దిపేట జిల్లా ప్రతినిధి, / సయ్యద్ జహీర్ / అక్టోబర్ 26 (నమస్తే హైదరాబాద్):**
రైతు ఆత్మహత్యలతో కుటుంబ పెద్దలను కోల్పోయి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలని రైతు స్వరాజ్య వేదిక రాష్ట్ర కమిటీ సభ్యులు కొండల్ రెడ్డి, లక్ష్మి, హరిణి ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం సిద్దిపేట సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో రైతు ఆత్మహత్య బాధిత కుటుంబాలతో కలిసి జిల్లా కలెక్టర్ కట్టా హైమావతికి వినతిపత్రం సమర్పించారు. పెండింగ్‌లో ఉన్న బాధిత కుటుంబాల పునర్విచారణలను త్వరితగతిన పూర్తి చేసి, అర్హులైన వారికి ప్రభుత్వ నిబంధనల ప్రకారం పరిహారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా రైతు స్వరాజ్య వేదిక ప్రతినిధులు మాట్లాడుతూ సిద్దిపేట జిల్లాలో రైతు ఆత్మహత్య బాధిత కుటుంబాలకు సంబంధించిన పునర్విచారణల ప్రక్రియలో తీవ్ర జాప్యం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలు పలుమార్లు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నప్పటికీ విచారణలు ముందుకు సాగడం లేదని పేర్కొన్నారు.



**కుటుంబ పెద్దను కోల్పోయి.. ఆర్థిక కష్టాలతో సతమతం..**
రైతు ఆత్మహత్యతో కుటుంబ పెద్దను కోల్పోయిన కుటుంబాలు ఇప్పటికే తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయని వారు తెలిపారు. పిల్లల చదువులు, కుటుంబ పోషణ వంటి కనీస అవసరాలను తీర్చుకోవడం కూడా కష్టంగా మారిందన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో పరిహారం కోసం నెలల తరబడి ఎదురుచూడాల్సి రావడం బాధిత కుటుంబాలకు మరింత భారంగా మారుతోందని పేర్కొన్నారు. ప్రభుత్వ అధికారులు స్పందించి పెండింగ్ విచారణలను వెంటనే పూర్తి చేయడంతో పాటు, అర్హులైన ప్రతి బాధిత కుటుంబానికి నిబంధనల ప్రకారం పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

**15 రోజుల్లో విచారణలు పూర్తి చేస్తాం**
బాధిత కుటుంబాల సమస్యలపై స్పందించిన జిల్లా కలెక్టర్ కట్టా హైమావతి పెండింగ్‌లో ఉన్న విచారణలను 15 రోజుల్లో పూర్తి చేస్తామని హామీ ఇచ్చినట్లు రైతు స్వరాజ్య వేదిక ప్రతినిధులు తెలిపారు. కలెక్టర్ ఇచ్చిన హామీ మేరకు విచారణలు సకాలంలో పూర్తిచేసి, అర్హులైన కుటుంబాలకు న్యాయం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆశ్రిత సంస్థ సభ్యులు గణేష్, రమేష్, వీణా, మౌనిక, కేరింగ్ సిటిజన్స్ కలెక్టివ్ సభ్యులు సుజాత, శ్వేత, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన బండి రమేష్.



**నమస్తే హైదరాబాద్, అక్టోబర్ 26(కూకట్ పల్లి):**
కూకట్‌పల్లి నియోజకవర్గంలోని మోతీనగర్ డివిజన్, పీఆర్ నగర్‌లో ఉన్న శ్రీ రామలింగేశ్వర స్వామి వారి ఆలయంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోపిశెట్టి రఘు ఆధ్వర్యంలో నిర్వహించిన అయ్యప్ప స్వామి వారి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమానికి తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు, కమ్మ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్, కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు, పురోహితులతో కలిసి బండి రమేష్ ప్రత్యేక పూజలు నిర్వహించి, అయ్యప్ప స్వామివారి ఆశీస్సులు పొందారు. స్వామివారి కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ, ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల్లో భక్తిభావాన్ని, ఐక్యతను, సోదరభావాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. దేవాలయాలు మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలని, వాటి అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గోపిశెట్టి రాఘవేందర్, సతీష్ గౌడ్, గోపాల్ చౌదరి, లక్ష్మయ్య, బుచయ్య, ఉపేందర్, గంట శ్రీను, ఇందర్‌జీత్ సింగ్, కిరణ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బాలల భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత

- **పోక్సో చట్టంపై విద్యార్థులకు అవగాహన కల్పించిన జిల్లా న్యాయసేవాధికార సంస్థ**

**సిద్దిపేట జిల్లా ప్రతినిధి, / సయ్యద్ జహీర్ / అక్టోబర్ 26 (నమస్తే హైదరాబాద్):**బాలలపై లైంగిక వేధింపులను అరికట్టి, వారి హక్కులకు రక్షణ కల్పించడంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి సౌజన్య సూచించారు. తెలంగాణ రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ హైదరాబాద్, సిద్దిపేట జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్‌పర్సన్ సుదర్శన్ ఆదేశాల మేరకు, దేశవ్యాప్తంగా నిర్వహి స్తున్న 'సురక్షిత్ బచ్పన్ అభియాన్' కార్యక్రమంలో భాగంగా సోమవారం సిద్దిపేటలోని విద్యావర్ధిని ఉన్నత పాఠశాలలో విద్యా ర్థులకు న్యాయ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో




జరిగిన ఈ కార్యక్రమానికి సౌజన్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పిల్లల హక్కులు, వ్యక్తిగత భద్రత, బాలలపై లైంగిక నేరాల నుంచి రక్షణ కల్పించే పోక్సో చట్టం-2012లోని ముఖ్యమైన అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. పిల్లలు తమకు ఎదురయ్యే అసురక్షిత పరిస్థితులను గుర్తించాలని, ఎవరైనా అనుచితంగా ప్రవర్తించినప్పుడు భయపడకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యా యులు లేదా నమ్మకమైన పెద్దలకు విషయాన్ని తెలియజేయాలని సూచిం చారు. బాలలపై జరిగే లైంగిక వేధింపులను అరికట్టేందుకు పిల్లలకు తగిన అవగాహన కల్పిం చడంతో పాటు, వారి భద్రత విషయంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సమాజంలోని ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నా రు. పిల్లలు తమ సమస్యలను నిర్భయంగా వెల్లడించే వాతావరణాన్ని కల్పించడం ఎంతో ముఖ్యమని వివరించారు. ఈ కార్యక్రమంలో సహాయ న్యాయ సహాయ రక్షణ న్యాయవాది రవికుమార్, విద్యావర్ధిని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మోహన్ కుమార్, సైబర్ నేరాల విభాగం పోలీసు అధికారి హరీష్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, జిల్లా న్యాయసేవాధికార సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

# గజ్వేల్ ఏసీపీ కార్యాలయంలో మహిళ ఆత్మహత్యాయత్నం

**సిద్దిపేట జిల్లా, అక్టోబర్ 26:** జిల్లాలోని గజ్వేల్ ఏసీపీ కార్యాలయంలో మహిళ ఆత్మహత్యాయత్నం కలకలం రేపుతోంది. ఓ వివాదానికి సంబంధించి పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదంటూ సదరు మహిళ ఈ అఘాయిత్యానికి పాల్పడినట్లు తెలుస్తోంది. సిద్దిపేట జిల్లా రాయపోల్ మండలం సయ్యద్ నగర్ గ్రామానికి చెందిన బేగం బి (35) అనే మహిళ గజ్వేల్ ఏసీపీ కార్యాలయంలో పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. కొన్ని రోజులుగా గ్రామంలో పక్కింటి వాళ్లతో



డబ్బుల విషయమై మహిళకు గొడవలు జరుగుతున్నట్లు సమాచారం.ఇదే విషయమై రాయపోల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసేందుకు మహిళ వెళ్లింది. అయితే తన ఫిర్యాదును పోలీసులు పట్టించుకోలేదని బాధితురాలు ఆరోపించింది. దీంతో గజ్వేల్ ఏసీపీ కార్యాలయంలో ఫిర్యాదు చేసేందుకు ప్రయత్నించింది. అక్కడ కూడా స్పందన లేకపోవడంతో మహిళ పురుగు మందు తాగినట్లు సమాచారం. వెంటనే స్పందించిన పోలీస్ సిబ్బంది ఆమెను హుటాహుటిన ఆస్పత్రికి తరలించినట్లు తెలుస్తోంది. ఈ ఘటనతో పోలీసుల నిర్లక్ష్యంపై ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. దీనిపై విచారణ జరపాలని బాధితురాలి కుటుంబ సభ్యులు డిమాండ్ చేస్తున్నారు.

# నకిలీ చిరుతపులి చిత్రాన్ని ప్రచారం చేసి ప్రజల్లో భయాందోళనలు సృష్టించిన వ్యక్తి అరెస్ట్

**హైదరాబాద్ (నమస్తే హైదరాబాద్) :**
నాగోల్‌లోని నివాస ప్రాంతంలో చిరుతపులి సంచరిస్తోందంటూ కృత్రిమ మేధస్సు (ఏఐ) ద్వారా సృష్టించిన నకిలీ చిత్రాన్ని ప్రచారం చేసి ప్రజల్లో తీవ్ర భయాందోళనలు కలిగించిన వ్యక్తిని అటవీ శాఖ అధికారులు మరియు నాగోల్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.నాగోల్ పరిధిలోని ఫాతుల్లగూడలో, భాష్యం స్కూల్ సమీపంలో చిరుతపులి కనిపించిందన్న సమాచారం అందడంతో ఉప్పల్ రేంజ్ మరియు హయత్‌నగర్ రేంజ్‌కు చెందిన అటవీ శాఖ అధికారులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్నారు. క్షేత్రస్థాయి విచారణలో అక్కడ ఎలాంటి వన్యప్రాణి లేదని తేలింది. అయితే, ఒక వ్యక్తి 'జెమ్ని ఏఐ'ను ఉపయోగించి చిరుతపులి ఉన్నట్లుగా నకిలీ చిత్రాన్ని సృష్టించి, దానిని ఆన్‌లైన్‌లో ప్రచారం చేసినట్లు విచారణలో వెల్లడైంది. ఈ ఘటన అర్ధరాత్రి సమయంలో స్థానిక ప్రజల్లో తీవ్ర ఆందోళనకు




దారితీసింది.నిందితుడిని కర్ణాటకకు చెందిన సచిన్‌గా గుర్తించారు. అతను ప్రస్తుతం నాగోల్‌లో క్యాటరింగ్ సేవల్లో పనిచేస్తున్నాడు. అతను మద్యం మత్తులో ఉన్నట్లు గుర్తించగా, అతని రక్తంలో మద్యం స్థాయి 87 ఎస్త్రగా నమోదైనట్లు సమాచారం. అనంతరం అతడిని నాగోల్ పోలీసులకు అప్పగించారు.ప్రజల్లో భయాందోళనలు సృష్టించడం మరియు ప్రభుత్వ విధుల నిర్వహణకు ఆటంకం కలిగించిన నేపథ్యంలో భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్) కింద క్రిమినల్ కేసు నమోదు చేయబడింది.ప్రజలకు విజ్ఞప్తి:కృత్రిమ మేధస్సు (ఏఐ) సాధనాలను ఉపయోగించి నకిలీ వన్యప్రాణుల చిత్రాలు లేదా తప్పుడు సమాచారాన్ని సృష్టించి, వాటిని సోషల్ మీడియాలో ప్రచారం చేయవద్దని అటవీ శాఖ ప్రజలకు విజ్ఞప్తి చేస్తోంది. ధృవీకరించని సమాచారాన్ని ప్రచారం చేయడం వల్ల ప్రజల్లో అనవసర భయాందోళనలు ఏర్పడటంతో పాటు ప్రభుత్వ అధికారుల విధులకు ఆటంకం కలగవచ్చు.

నమస్తే హైదరాబాద్
మీ గళం.. మా కలం...!
NAMASTHE HYDERABAD తెలుగు దిన పత్రిక RNI No: APTEL/2012/45237


# జోరందుకున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరు నమోదు ప్రక్రియ.



**నమస్తే హైదరాబాద్, అక్టోబర్ 26(కూకట్ పల్లి):** కూకట్‌పల్లి నియోజకవర్గంలోని పాత బోయినపల్లి 262వ డివిజన్‌లో అధ్యక్షులు అరవింద్ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమానికి టీపీసీసీ ఉపాధ్యక్షులు, తెలంగాణ ప్రభుత్వ కమ్మ కార్పొరేషన్ చైర్మన్, కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పలువురు గ్రాడ్యుయేట్లు ఓటరు నమోదులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ, అర్హులైన ప్రతి గ్రాడ్యుయేట్ ఓటరుగా నమోదు చేసుకుని ప్రజాస్వామ్య బలోపేతానికి సహకరించాలని పిలుపునిచ్చారు. రానున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సామ రామ్మోహన్ రెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దండుగుల యాదగిరి, అరవింద్, కిషోర్, సాహింస, మల్లికార్జున యాదవ్, రాజేందర్, శివ, అస్లాం, శ్రీరామ్, అస్లాం పాషా, కుమార్ స్వామి, గౌస్, ఆదిల్, అన్సర్, సతీష్ పటేల్, అమీర్, హిజాజ్, విజయలక్ష్మి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# రగ్బీ నేషనల్ ప్లేయర్ రాఘవేంద్రకు అరుదైన గౌరవం..



**వనపర్తి:**ఘనంగా సన్మానించిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి!రగ్బీ జాతీయ స్థాయి పోటీలకు ఎంపికై వనపర్తి కీర్తి పతాకాన్ని ఎగురవేసిన క్రీడాకారుడు రాఘవేంద్రను వనపర్తి నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ తూడి మేఘారెడ్డి ప్రత్యేకంగా అభినందించి, ఘనంగా సన్మానించారు.క్రీడాకారుడి భవిష్యత్ అవసరాలు మరియు ఉన్నత శిక్షణ కోసం ఎమ్మెల్యే గారు ఆర్థిక సహాయం అందిస్తామని కొండంత అభయం ఇచ్చారు. ఎంతటి ఆటంకాలు ఎదురైనా ప్రతిభ కలిగిన క్రీడాకారులకు ఎల్లవేళలా అండగా ఉంటామని, తగిన ప్రోత్సాహం అందిస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా అధ్యక్షుడు శ్రీకాంత్ , ప్రిన్సిపాల్ గురువయ్య గారు, కోచ్ నవీన్ పాల్గొన్నారు

# దొడగుంటపల్లిలో ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు.

**రామాయణం మానవాళికి ధర్మం, నీతి, మానవతా విలువల సందేశం...**



**పెద్దమందడి అక్టోబర్ 26** పెద్దమందడి మండలం దొడగుంటపల్లి గ్రామంలోని గ్రామపంచాయతీ ఆవరణలో వాల్మీకి సంఘం ఆధ్వర్యంలో గుపని వెంకటేష్ అధ్యక్షతన ఆదికవి శ్రీ వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, పవిత్రమైన రామాయణ మహాకావ్యాన్ని రచించి ఆదికవిగా చరిత్రలో చిరస్థాయిగా నిలిచిన మహనీయుడు శ్రీ వాల్మీకి మహర్షి అని కొనియాడారు. ఆయన రచించిన రామాయణం సమస్త మానవాళికి ధర్మం, నీతి, నిజాయితీ, త్యాగం, సేవ, మానవతా విలువలను బోధించే గొప్ప ఇతిహాసమని పేర్కొన్నారు.రామాయణం అందించే సందేశాలను ప్రతి ఒక్కరూ తమ నిత్యజీవితంలో ఆచరించాలని, కష్టసమయాల్లో ధైర్యంగా ఉండటంతోపాటు సుఖసంతోషాల్లో వినయాన్ని కలిగి ఉండాలని సూచించారు.వాల్మీకి మహర్షి ఆశయాలను ఆదర్శంగా తీసుకొని సమాజంలో ఐక్యత, సోదరభావం, సమానత్వాన్ని పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు జానకి రాములు, కొమ్ము చెన్నయ్య మాదిగ, రాజశేఖర్ శెట్టి, కొత్తకాపు వెంకటేశ్వర్ రెడ్డి, వార్డు సభ్యులు కొర్రపాటి రవీందర్, గురు రాఘవేంద్రమ్మ వాల్మీకి, తిరుపతమ్మ, కుప్పిరెడ్డి రాఘవేందర్ రెడ్డి, వాల్మీకి సంఘం సభ్యులు బాలస్వామి, లక్ష్మణ్, మధు, రవికుమార్, కావాలి వెంకటేష్, రాజేష్, గుపని హేమవర్ధన్‌తో పాటు మహిళలు, యువకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# జనగాం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శిగా గనుపాక నాగరాజు నియామకం

**కాంగ్రెస్ కార్యకర్త నుండి .. జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శిగా ఎదిగిన గనుపాక నాగరాజు**

**జనగాం జిల్లా దేవరుప్పుల(నమస్తే హైదరాబాద్)**
దేవరుప్పుల మండలం కోలుకొండ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త గనుపాక నాగరాజు అతి చిన్న వయసులోనే కాంగ్రెస్ పార్టీలో మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు. కాంగ్రెస్ పార్టీలో చిన్న పెద్ద తేడా లేకుండా అందరినీ కలుపుకొని పార్టీ కోసం పనిచేస్తున్నాడు. పార్టీలో సేవ చూసి గనుపాక నాగరాజుకు కాంగ్రెస్ పార్టీ జనగాం జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శిగా నియమించిన పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి. టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి. డిసిసి అధ్యక్షులు ధన్వంతి. ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా. నూతనంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి గనుపాక నాగరాజు మాట్లాడుతూ. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి. టీపిసిసి ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన గనుపాక నాగరాజు.





JANGAON DISTRICT CONGRESS COMMITTEE
SC DEPARTMENT

VEMULA MALLESH MAHARAJ
BHARATNIK
DCC SC CELL CHAIRMAN

Ambedkar Nagar , Jangaon - 506167
Mail id : vemulamaharaj9974@gmail.com
Cell: 9666332774 , 9441546220

Date : 26th October,2026

ORDER COPY

Dear GANUPAKA NAGA RAJU,

I am pleased to inform that you are appointed as DISTRICT GENERAL SECRETARY, TPCC SC DEPARTMENT – JANGAON with immediate effect.

I am sure that you will give your best to further strengthen the TPCC SC DEPARTMENT in Jangaon District and make more vibrant and effective.

(VEMULA MALLESH MAHARAJ)
DCC SC CELL CHAIRMAN

# ప్రశాంత్ నగర్ డివిజన్‌లో బీజేపీలో చేరిన యువత.





**నమస్తే హైదరాబాద్, అక్టోబర్ 26(కూకట్ పల్లి):**
ప్రశాంత్ నగర్ డివిజన్ పరిధిలోని ఏవీబీపురానికి చెందిన పలువురు యువకులు, యువ నాయకులు కార్తీక్, లక్ష్మణరావు నాయకత్వంలో, జిల్లా ప్రధాన కార్యదర్శి యంజల పద్మయ్య ఆధ్వర్యంలో సోమవారం భారతీయ జనతా పార్టీలో చేరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా బీజేపీ అధ్యక్షులు గిరి వర్ధన్ రెడ్డి, నిజామాబాద్ జిల్లా ఇన్‌చార్జ్ మాధవరం కాంతారావు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వం, దేశాభివృద్ధి కోసం చేపడుతున్న కార్యక్రమాలు, ప్రజల సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాలు, కేంద్ర ప్రభుత్వ పనితీరుకు ఆకర్షితులై యువకులు బీజేపీలో చేరారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ, యువత పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులై బీజేపీలో చేరడం సంతోషకరమని, దేశాభివృద్ధి మరియు ప్రజాసేవలో యువత కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. నూతనంగా పార్టీలో చేరిన యువకులకు స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు వీరన్, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ఎంఎస్ఎఫ్ నూతన గ్రామ కమిటీ అధ్యక్షుడిగా ఇనుముల శివ మాదిగ

**జనగాం జిల్లా దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్)**
పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు. ఎంఎస్ఎఫ్ నాయకులు ఇనుముల తేజ మాదిగ అధ్యక్షతన జరిగిన సందర్భంగా. ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగల్ల ఉపేందర్. ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యాలయ ఇన్చార్జి ఎనుముల నరసయ్య మాదిగ ఆధ్వర్యంలో. దేవరుప్పుల మండలం చౌడూర్ గ్రామంలోని ఎంఎస్ఎఫ్ గ్రామ కమిటీ నూతన అధ్యక్షుడిగా ఎనుముల శివ మాదిగ. అధికార ప్రతినిధి ఇనుముల ప్రేమ్ చందు మాదిగ. ప్రధాన కార్యదర్శి భాష్పాక ఆశీర్వాద్ మాదిగ. ఉపాధ్యక్షులు గంగారాపు భాను. కార్యదర్శులు ఇనుముల శశాంక్ మాదిగ. ఇందిరాల జస్వంత్ మాదిగ. సోషల్ మీడియా ఇనుముల ప్రభాస్ మాదిగ. ఇనుముల కార్తీక్ మాదిగ. నూతనంగా ఎన్నుకోవడం జరిగింది ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ. మాదిగ విద్యార్థులు ప్రత్యేక భవిష్యత్తు లక్ష్యల మీద విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ ప్రసంగించడం జరిగింది. విద్యనే మన ఆయుధాన్ని ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని నిబద్ధంతో చదవాలని విద్యార్థులకు సూచించారు. మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఎస్సీ వర్గీకరణను సాధించుకున్నామని రూపంలో మనకు అందుతున్న నేపథ్యంలో చదువుకోకపోతే ఆ పలాలు పొందకుండా నష్టపోయే ప్రమాదం ఉందని ఉన్నారు. ఈ కార్యక్రమంలో. ఎమ్మార్పీఎస్ నాయకులు ఎనుముల యాదగిరి మాదిగ, ఎడవెల్లి శ్రీనివాస్, ఇనుముల సోమయ్య, బాష్పాక మల్లయ్య, ఇందిరాల కిష్టయ్య మాదిగ, గంగారాపు పరశురాములు మాదిగ, కార్యక్రమంలో, పాల్గొన్నారు,



# గజ్వేల్ ఏసీపీ కార్యాలయంలో మహిళ ఆత్మహత్యాయత్నం

**అధికారులను బెదిరించేందుకు ప్రయత్నించిందని కేసు నమోదు**

**సిద్దిపేట జిల్లా ప్రతినిధి, / సయ్యద్ జహీర్ / అక్టోబర్ 26 (నమస్తే హైదరాబాద్):**
గజ్వేల్ ఏసీపీ కార్యాలయంలో ఎలుకల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన మహిళపై కేసు నమోదు చేసినట్లు ఏసీపీ కోణం నరసింహులు తెలిపారు. అధికారులను, సిబ్బందిని భయాందోళనలకు గురిచేసే ఉద్దేశంతోనే ఆమె ఈ చర్యకు పాల్పడినట్లు పోలీసులు పేర్కొన్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సిద్దిపేట జిల్లా రాయపోల్ మండలం సయ్యద్ నగర్ గ్రామానికి చెందిన సయ్యద్ బేగంబీ (37) సోమవారం మధ్యాహ్నం 12.30 గంటల సమయంలో గజ్వేల్ ఏసీపీని కలిసేందుకు కార్యాలయానికి వచ్చారు. ఆ సమయంలో ఇతర సందర్శకులు ఉండటంతో కొద్దిసేపు వేచి ఉండాలని, నిరీక్షణ మందిరంలో కూర్చోవాలని అక్కడ విధుల్లో ఉన్న హోంగార్డు అందోల్ రాజు సూచించారు. ఈ క్రమంలో ఆమె తన వెంట తెచ్చుకున్న ఎలుకల మందును నోట్లో వేసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు పోలీసులు తెలిపారు.



అప్రమత్తమైన కార్యాలయ సిబ్బంది వెంటనే ఆమెను ఆసుపత్రికి తరలించి చికిత్స అందించేలా చర్యలు తీసుకున్నారు. హోంగార్డు అందోల్ రాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మహిళపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు ఏసీపీ వెల్లడించారు.

**గతంలోనూ ఆత్మహత్యాయత్నాలు చేసినట్లు వెల్లడి**

గతంలో తన భర్తపై నమోదైన కేసు దర్యాప్తు చేస్తున్న అధికారులను బెదిరించే ప్రయత్నంలో భాగంగా రాయపోల్ పోలీస్ స్టేషన్‌లో రెండుసార్లు ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. అదేవిధంగా, చట్టవిరుద్ధంగా మద్యం విక్రయించిన కేసుతో పాటు, ఇరుగుపొరుగు వారితో గొడవలకు సంబంధించి నాలుగు న్యూసెన్స్ కేసులు కూడా ఆమెపై నమోదై ఉన్నాయని ఏసీపీ కోణం నరసింహులు పేర్కొన్నారు. ఈ ఘటనపై పోలీసులు తదుపరి విచారణ కొనసాగిస్తున్నారు.

మీ గళం.. మా కలం..!
నమస్తే హైదరాబాద్
NAMASTHE HYDERABAD తెలుగు దిన పత్రిక RNI No: APTEL/2012/45237



## వాళ్లే గెలిపించారు.. ఓడిపోయి ఉంటే ఏం జరిగేదంటే..?




: క్రైస్ట్ చర్చ్ వేదికగా న్యూజిలాండ్‌తో జరిగిన రెండో టీ20 మ్యాచ్ క్రికెట్ అభిమానులను చివరి వరకు ఉత్కంఠగా చూసేలా చేసింది. నువ్వా నేనా అన్నట్లుగా సాగిన ఈ పోరులో టీమిండియా 4 వికెట్ల తేడాతో సంచలన విజయాన్ని అందుకుంది. ఒక దశలో ఓటమి తప్పదనుకున్న చోట, యువ ఆటగాళ్లైన తెలుగు తేజాలు నితీష్ కుమార్ రెడ్డి, తిలక్ వర్మ అద్భుతమైన పోరాట పటిమతో మెరిశారు. నితీష్ కుమార్ రెడ్డి 26 పరుగులు చేయగా, తిలక్ వర్మ 51 పరుగులతో నాటౌట్‌గా నిలిచారు. ఆఖరి ఐదు ఓవర్లలో ఈ ఇద్దరు బ్యాట్స్‌మెన్ కలిసి ఏకంగా 68 పరుగులు సాధించి భారత జట్టుకు చిరస్మరణీయ విజయాన్ని అందించారు. ఈ గెలుపుతో ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో భారత్ 2-0 తేడాతో ముందంజ వేసింది. వీరితో పాటు నమన్ ధీర్ కూడా అద్భుతంగా ఆడాడని, మిడిల్ ఓవర్లలో స్కోర్ బోర్డును తగ్గకుండా చూసుకుని గెలుపులో కీలక పాత్ర పోషించాడని కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ ప్రశంసించారు. ఈ మ్యాచ్ టీమిండియా ఆడిన 300వ టీ20 మ్యాచ్ కావడం విశేషం. ఈ అరుదైన మైలురాయి మ్యాచ్‌లో విజయం సాధించడంపై కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. మ్యాచ్ ముగిసిన తర్వాత ఆయన మాట్లాడుతూ, ఇలాంటి ఉత్కంఠభరిత పోరులో విజయం సాధించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. "మా జట్టులో ప్రతి ఒక్క ఆటగాడికి ఒంటి చేత్తో మ్యాచ్‌ను గెలిపించే సత్తా ఉంది. ఈ మ్యాచ్‌లో మరోసారి అది నిజమని నిరూపించారు" అని శ్రేయస్ పేర్కొన్నారు. ఒకే ఓవర్‌లో వరుసగా రెండు వికెట్లు కోల్పోవడంతో మ్యాచ్ తమ చేతుల్లోంచి చేజారిపోతుందేమో అని అనిపించిందని అయ్యర్ వెల్లడించారు. అయితే, "తిలక్ వర్మ, నితీష్ కుమార్ రెడ్డి అద్భుతమైన పోరాట పటిమను కనపరిచారు. ఓడిపోయే మ్యాచ్‌ను మా వైపు తిప్పుకొని అద్భుతంగా గెలిపించారు" అని ఆయన కొనియాడారు. 300వ టీ20 మ్యాచ్‌లో విజయం సాధించడం చాలా సంతోషాన్ని ఇచ్చిందని, ఒకవేళ ఓడిపోయి ఉంటే కాస్త నిరాశ కలిగి ఉండేదని శ్రేయస్ అయ్యర్ అభిప్రాయపడ్డారు. ఈ విజయం జట్టుకు మంచి బూస్ట్‌ను ఇచ్చిందని శ్రేయస్ అన్నారు. "ఈ మ్యాచ్ గెలవడంతో మాకు మంచి బూస్ట్ లభించింది. తర్వాత మ్యాచ్‌లో ఎటువంటి టెన్షన్ లేకుండానే గెలిచి సిరీస్‌ను కైవసం చేసుకుంటామనే భరోసా వచ్చింది. ఒకవేళ ఓడింటే పెద్ద సమస్యగా మారేది" అని శ్రేయస్ అయ్యర్ చెప్పుకొచ్చారు. అలాగే, ఈ మ్యాచ్‌లో నమన్ ధీర్ మరోసారి కీలక ఇన్నింగ్స్ ఆడాడని, అతడు అద్భుతమైన ఆల్ రౌండర్ అని, బ్యాట్‌తో పాటు బంతితోను రాణించగలడని, ఫీల్డింగ్‌లోనూ యాక్టివ్‌గా ఉంటాడని, ఖచ్చితంగా జట్టుకు ఎక్స్ ఫ్యాక్టర్

## మీకు తెలియకుండా బ్యాంక్ అకౌంట్లో డబ్బులు కట్ అయ్యాయా..?




భారత స్టాక్ మార్కెట్‌లో కొన్ని కంపెనీల షేర్లు దీర్ఘకాలంలో అద్భుతమైన రాబడులను అందిస్తూ ఇన్వెస్టర్ల దృష్టిని ఆకర్షిస్తుంటాయి. అలాంటి కంపెనీల్లో ఒకటి. కండోమ్‌లు, ఇతర నిరోధక ఉత్పత్తులను తయారు చేసే ఈ కంపెనీ షేరు గత పదేళ్లలో సుమారు 14,057 శాతం రాబడిని అందించినట్లు నివేదికలు చెబుతున్నాయి. దీంతో ఈ స్టాక్ మరోసారి మార్కెట్‌లో చర్చనీయాంశంగా మారింది.
కుపిడ్ లిమిటెడ్ అంటే ఏమిటి?కుపిడ్ లిమిటెడ్ భారతదేశానికి చెందిన ఒక తయారీ సంస్థ. ఈ కంపెనీ పురుషుల కండోమ్‌లు, మహిళల కండోమ్‌లు, నీటి ఆధారిత లూబ్రికెంట్ జెల్లీ, వైద్య పరీక్షలకు ఉపయోగించే ×ఒణ కిట్లను తయారు చేస్తుంది. కంపెనీకి స్వంత పరిశోధన, అభివృద్ధి కేంద్రం కూడా ఉంది. అంతర్జాతీయ మార్కెట్లలోనూ తన ఉత్పత్తులను విక్రయిస్తోంది.పదేళ్లలో 14,057 శాతం రాబడి.. ఎంత పెరిగింది?కుపిడ్ లిమిటెడ్ షేరు పదేళ్ల కాలంలో సుమారు 14,057 శాతం రాబడిని అందించింది. అంటే, షేరు ధరలో వచ్చిన పెరుగుదల దీర్ఘకాలిక ఇన్వెస్టర్లకు గణనీయమైన లాభాలను అందించింది. అయితే, ఈ రాబడి గత పనితీరుకు సంబంధించినది మాత్రమే. భవిష్యత్తులోనూ ఇదే స్థాయిలో లాభాలు వస్తాయని హామీ లేదు.కుపిడ్ లిమిటెడ్ షేరు బీఎస్ఈలో సుమారు 3 శాతం పెరిగి రూ.368 స్థాయిలో కొత్త గరిష్ఠాన్ని తాకింది.కాలవ్యవధి నివేదించిన షేరు పెరుగుదల, రాబడి
ఒక నెలలో సుమారు 28%, ఆరు నెలల్లో 289% కంటే ఎక్కువ, అదే ఒక సంవత్సరంలో 650% కంటే ఎక్కువ, రెండు సంవత్సరాలలో సుమారు 2,121%, మూడు సంవత్సరాలలో సుమారు 8,605%, ఐదు సంవత్సరాలలో సుమారు 15,301% శాతం పెరుగుదల నమోదైనట్లు కంపెనీ నివేదికలు చెబుతున్నాయి. కండోమ్‌లు, ఇతర వ్యక్తిగత ఆరోగ్య ఉత్పత్తులను తయారు చేసే కుపిడ్ లిమిటెడ్ షేరు గత పదేళ్లలో అందించిన భారీ రాబడితో ఇన్వెస్టర్ల దృష్టిని ఆకర్షించింది. అయితే, గతంలో వచ్చిన లాభాలు భవిష్యత్తులోనూ వస్తాయని చెప్పలేం. పెట్టుబడి పెట్టే ముందు పూర్తి వివరాలను పరిశీలించి, అవసరమైతే ఆర్థిక సలహాదారుని సంప్రదించాలి.బోనస్ షేర్లను ఎప్పుడు, ఎక్కడ ఇచ్చారు?
ఈ కంపెనీ తన వాటాదారులను చాలా సంతోషపెట్టింది. ఈ కంపెనీ మార్చి 2026లో ఒక షేరుకు 4 (1:4) బోనస్ షేర్లను ఇచ్చింది. అంతకుముందు, 2024లో 1:1 నిష్పత్తిలో, 2018లో 5:1 నిష్పత్తిలో బోనస్ షేర్లను ఇచ్చారు.

## టీమిండియా ఎఫెక్ట్.. న్యూజిలాండ్ సంచలన నిర్ణయం..!




టీమిండియాతో జరుగుతున్న ఐదు మ్యాచ్‌ల ు20 సిరీస్‌లో న్యూజిలాండ్ జట్టు వరుస ఎదురుదెబ్బలు ఎదుర్కొంటుంది. తొలి రెండు మ్యాచ్‌ల్లో ఓటమిపాలై సిరీస్‌లో 0-2తో వెనుకబడిన కివీస్, మిగిలిన మ్యాచ్‌ల కోసం తమ పేస్ బౌలింగ్ విభాగంలో గణనీయమైన మార్పులు చేసుకుంది. బిజీ అంతర్జాతీయ షెడ్యూలు, ఆటగాళ్ల పని భారాన్ని దృష్టిలో ఉంచుకొని పలువురు స్టార్ ఫాస్ట్ బౌలర్లకు విశ్రాంతినిచ్చి, యువ ఆటగాళ్లకు అవకాశం ఇవ్వాలని న్యూజిలాండ్ బోర్డు నిర్ణయించింది. ఈ మార్పుల ప్రకారం, స్టార్ పేసర్ లాకీ ఫెర్గుసన్‌కు వెల్లింగ్టన్‌లో జరిగే మూడో ు20 మ్యాచ్‌కు విశ్రాంతినిచ్చారు. అలాగే, మరో ప్రధాన పేసర్ మ్యాట్ హెన్రీ చివరి మూడు ు20 మ్యాచ్‌లకు దూరంగా ఉండనున్నాడు. రాబోయే వన్డే సిరీస్‌లకు సన్నద్ధం కావడానికి అతనికి విశ్రాంతి కల్పించినట్లు జట్టు యాజమాన్యం పేర్కొంది. వారి స్థానంలో, తొలి రెండు ు20 మ్యాచ్‌లకు దూరమైన కైల్ జేమ్సన్ మూడో మ్యాచ్ కోసం వెల్లింగ్టన్‌లో జట్టుతో కలవనున్నాడు. అలాగే, బ్లేయర్ టిక్నర్ కూడా న్యూజిలాండ్ జట్టులోకి వచ్చాడు. ఇక, నాలుగు, ఐదవ మ్యాచ్‌ల కోసం యువ ఆటగాడు జోష్ క్లార్క్సన్‌ను జట్టులోకి తీసుకుంది న్యూజిలాండ్ బోర్డు. ఈ మార్పులను న్యూజిలాండ్ ప్రధాన కోచ్ రాబర్ట్ వాల్టర్ అధికారికంగా వెల్లడించారు. మూడవ ు20 మ్యాచ్ ఈ నెల 27వ తేదీన వెల్లింగ్టన్ వేదికగా జరగనుంది. ఈ మ్యాచ్ ఇరు జట్లకు ఎంతో కీలకం. ఈ మ్యాచ్‌లో టీమిండియా గెలిస్తే సిరీస్‌ను వశం చేసుకుంటుంది. సిరీస్ కోల్పోయే ప్రమాదం ఉన్న నేపథ్యంలో న్యూజిలాండ్ ఈ మ్యాచ్ తప్పక గెలవాల్సిన పరిస్థితుల్లో ఈ మార్పులు చోటు చేసుకున్నాయి.

## గోల్డ్ లవర్స్‌కి పెద్ద ఊరట.. మళ్లీ దిగొచ్చిన ధరలు



దీపావళి పండుగ వస్తున్న వేళ బంగారం కొనుగోలు చేయాలనుకునేవారికి భారీ ఊరట కలిగింది. దీపావళికి మరో కొద్ది రోజులు మాత్రమే సమయం ఉంది. అంతేకాక పెళ్లిళ్ల సీజన్ కూడా మొదలుకానున్న క్రమంలో చాలామంది పసిడి కొనేందుకు ఆసక్తి కనబరుస్తున్నారు. ఈ తరుణంలో పసిడి ధరలు పడిపోతుండటం ఊరట కలిగించే పరిణామంగా చెప్పవచ్చు. అమెరికా ఫెడ్ రిజర్వ్ బ్యాంక్ నవంబర్‌లో జరగనున్న తమ సమీక్ష సమావేశంలో వడ్డీ రేట్లను మరోసారి పెంచే ఛాన్స్ ఉందనే అంచనాలు వెలవడుతున్నాయి. దీంతో పాటు అంతర్జాతీయంగా పెరుగుతున్న ముడి చమురు ధరలు, డాలర్ విలువ పెరుగుతుండటం బంగారం ధరల పతనానికి కారణమవుతోంది. అక్టోబర్ 26న సోమవారం ధరలు స్వల్పంగా పడిపోయాయి. వివిధ ప్రధాన నగరాల్లో ధరలు ఎలా ఉన్నాయనేది చూద్దాం.బంగారం ధరలు ఇలా..-హైదరాబాద్‌లో 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,42,570 వద్ద కొనసాగుతోండగా.. 22 క్యారెట్ల రేటు రూ.1,30,690గా ట్రేడవుతోంది.-విజయవాడ, విశాఖపట్నంలో 24 క్యారెట్ల గోల్డ్ రేటు రూ.1,42,570గా ఉండగా.. 22 క్యారెట్ల రేటు రూ.1,30,690 పలుకుతోంది.-దేశ రాజధాని ఢిల్లీలో 10 గ్రాముల 24 క్యారెట్ల స్వచ్ఛమైన మేలిమి బంగారం ధర రూ.1,42,720గా ఉండగా.. 22 క్యారెట్ల ధర రూ.1,30,840కు లభిస్తోంది.-చెన్నైలో 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,42,570గా ఉండగా.. 22 క్యారెట్ల రేటు రూ.1,30,690 వద్ద ట్రేడవుతోంది.-బెంగళూరులో 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,42,570గా ఉండగా.. 22 క్యారెట్ల రేటు రూ.1,30,690 వద్ద ట్రేడవుతోంది.
-ముంబైలో 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,42,570 వద్ద ట్రేడవుతోండగా.. 22 క్యారెట్ల ధర రూ.1,30,690గా ఉంది.
వెండి రేట్లు తెలుగు రాష్ట్రాల్లో ఎలా ఉన్నాయంటే..?-బెంగళూరులో కేజీ సిల్వర్ ధర రూ.2,19,900 వద్ద కొనసాగుతోండగా.. నిన్న ఈ రేటు రూ.2.20 లక్షల వద్ద స్థిరపడింది.-చెన్నైలో కేజీ వెండి ధర రూ.2,19,900 వద్ద కొనసాగుతోంది.-హైదరాబాద్‌లో కిలో సిల్వర్ రేటు రూ.2,19,900గా ఉంది.-దేశ రాజధాని ఢిల్లీలో కేజీ వెండి రూ.2,19,900 వద్ద కొనసాగుతోంది

## ఒంటి చేత్తో కళ్లు చెదిరే క్యాచ్.. అరంగేట్రంలోనే అదరగొట్టిన బౌలర్..!




ఇంగ్లండ్‌తో ట్రై సిరీస్ వన్డేలో పాకిస్థాన్ యువ పేసర్ రాజవుల్లా అద్భుతమైన ప్రదర్శనతో అందరి దృష్టిని ఆకర్షించాడు. నసీమ్ షా మ్యాచ్‌కు ముందు గాయపడటంతో చివరి నిమిషంలో తుది జట్టులో చోటు దక్కించుకున్న రాజవుల్లా, బంతితో పాటు ఫీల్డింగ్‌లోనూ తన సత్తా చూపించాడు. ఇంగ్లండ్ ఇన్నింగ్స్‌లో విల్ జాక్స్, బెన్ డకెట్ కలిసి పాకిస్థాన్ బౌలర్లపై ఒత్తిడి పెంచుతున్నారు. ఆరో వికెట్‌కు జాక్స్, డకెట్ కలిసి 30 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పడంతో ఇంగ్లండ్ పరిస్థితి మెరుగుపడుతోంది. ఈ సమయంలోరాజవుల్లాను తిరిగి బౌలింగ్‌కు తీసుకురావడం పాకిస్థాన్‌కు కలిసొచ్చింది. రాజవుల్లా వేసిన బంతి మిడిల్, లెగ్ స్టంప్‌ల వైపు మంచి లెంగ్త్‌లో వచ్చింది. జాక్స్ దాన్ని ఫ్లిక్ చేసే ప్రయత్నంలో బ్యాట్ ముఖాన్ని ముందుగానే మూసేశాడు. దీంతో బంతి బ్యాట్ అంచును తాకి రాజవుల్లా ఎడమవైపు దూసుకెళ్లింది. ఈ వికెట్ రాజవుల్లా వన్డే కెరీర్‌లో తొలి వికెట్ కావడం మరో ప్రత్యేకత. జాక్స్‌ను అవు చేసిన తర్వాత కూడా అతడు ఆగలేదు. లియామ్ డాసన్‌ను కూడా పెవిలియన్‌కు పంపి ఇంగ్లండ్‌పై పాకిస్థాన్ ఒత్తిడిని పెంచాడు. అంతర్జాతీయ స్థాయిలో రాజవుల్లా ఎదుగుదల..కొన్ని నెలల క్రితం వరకు పెద్దగా పరిచయం లేని రాజవుల్లా, తన వేగంతో వేగంగా గుర్తింపు తెచ్చుకున్నాడు. అతడి బౌలింగ్ వేగం, యాక్షన్‌ను పాకిస్థాన్ దిగ్గజ పేసర్ వకార్ యూనిస్‌తో పోల్చడం మొదలైన తర్వాత అతడి పేరు ఎక్కువగా వినిపించింది. ఇంగ్లండ్ పర్యటనలో బ్యాటింగ్‌లోనూ అతడు మెరుపులు చూపించాడు. బౌలర్లపై దూకుడుగా ఆడి పలు రికార్డులను నమోదు చేశాడు. అతడి ప్రతిభను గుర్తించిన పాకిస్థాన్ సెలెక్టర్లు టీ20, వన్డే జట్లలో చోటు కల్పించారు. శ్రీలంకతో టీ20 మ్యాచ్‌లో అంతర్జాతీయ అరంగేట్రం చేసిన రాజవుల్లా, ఇంగ్లండ్‌తో జరిగిన ట్రై సిరీస్ మ్యాచ్‌లో వన్డేల్లోకి అడుగుపెట్టాడు. గంటకు సుమారు 145-147 కిలోమీటర్ల వేగంతో బంతులు సంధించగల సామర్థ్యం అతడికి ఉంది. ఈ వేగంతో ప్రత్యర్థి బ్యాటర్లను ఇబ్బంది పెట్టగల యువ పేసర్‌గా రాజవుల్లా ఎదుగుతున్నాడు.

## ఈఎంఐలు చెల్లించేవారికి బ్యాడ్ న్యూస్.. ఆర్బీఐ మరో కీలక నిర్ణయం.




లోన్లు తీసుకున్నవారికి ఆర్బీఐ మరో షాక్ ఇవ్వనుందా..? త్వరలో ఆర్బీఐ మరోసారి వడ్డీ రేట్లను పెంచనుందా? అంటే అవుననే సమాధానాలు వినిపిస్తున్నాయి. ఇటీవల జరిగిన ద్రవ్య విధాన పరపతి సమావేశాల్లో ఆర్బీఐ రెపో రేటును 25 బేసిస్ పాయింట్లు పెంచింది. అయితే ఫిబ్రవరి 2027 నాటికి వడ్డీ రేట్లను మరింత పెంచే అవకాశముందనే అంచనాలు వెలువడుతున్నాయి. దీనికి కారణాలు ఏంటో చూద్దాం. వచ్చే ఏడాది 2027 ఫిబ్రవరి నాటికి ఆర్బీఐ రెపో రేటును మరో 50 బేసిస్ పాయింట్ల మేర పెంచే అవకాశముందని ప్రముఖ ఆర్థిక సేవల సంస్థ ఎమ్‌కే గ్లోబల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ అంచనా వేసింది. ఈ మేరకు తాజాగా ఒక రిపోర్ట్ విడుదల చేసింది. ఈ నివేదికలో ఆ అంశాన్ని పొందుపర్చింది. దేశంలో ద్రవ్యోల్బణం పెరుగుతున్న క్రమంలో వడ్డీ రేట్లు పెంచక తప్పని పరిస్థితి నెలకొందని నివేదికలో పేర్కొంది. ఆర్బీఐ అక్టోబర్‌లో జరిగిన సమావేశంలో రెపో రేటును 25 బేసిస్ పాయింట్లు పెంచింది. దీంతో 5.25 శాతం నుంచి 5.50 శాతానికి వడ్డీ రేట్లు చేరుకున్నాయి. దీని వల్ల బ్యాంకులు ఇటీవల వడ్డీ రేట్లను పెంచాయి. దీంతో లోన్లు చెల్లించేవారికి నెలవారీ ఈఎంఐలు పెరిగాయి. కొత్తగా లోన్ తీసుకునేవారికి కూడా అధిక వడ్డీ రేట్లు పడుతున్నాయి. ఇది సామాన్యులపై భారాన్ని మోపుతోంది. ప్రస్తుతం దేశంలో దిగుమతి వ్యయాలు పెరగడంతో పాటు ప్రపంచ ఆర్థిక పరిణామాల క్రమంలో దేశంలో ద్రవ్యోల్బణాన్ని అదుపులో ఉంచాల్సిన బాధ్యత ఆర్బీఐపై ఉంటుంది. దీంతో ద్రవ్యలోటును నియంత్రించేందుకు, ధరల స్థిరత్వాన్ని ప్రోత్సహించేందుకు రాబోయే ద్రవ్య పరపతి విధాన సమీక్షలో కీలక నిర్ణయాల దిశగా అడుగులు వేయనుంది. ద్రవ్యల్బణాన్ని తగ్గించేందుకు కఠిన నిర్ణయాలు తీసుకునే అవకాశముంది.

మీ గళం.. మా కలం..!
# నమస్తే హైదరాబాద్
NAMASTHE HYDERABAD
తెలుగు దిన పత్రిక
RNI No: APTEL/2012/45237





## బిగ్‌బాస్‌తో ఓవర్ నైట్ క్రేజ్..



తెలుగు బుల్లితెరపై రియాలిటీ షోల హవా గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ముఖ్యంగా బిగ్‌బాస్ షో ద్వారా ఎంతోమంది సామాన్యులు సెలబ్రిటీలుగా మారుతుంటారు. అయితే ఈ షో అందరికీ ఒకేలా కలిసి రాదు. ఆటతీరు, మాటతీరుతో కొందరు ప్రశంసలు అందుకుంటే, మరికొందరు విమర్శలను ఎదుర్కొంటూనే భారీ ఫ్యాన్ ఫాలోయింగ్ సంపాదిస్తారు. అలాంటి జాబితాలో ముందుండే నటీమణుల్లో రతికా రోజ్ ఒకరు. బిగ్‌బాస్‌తో విపరీతమైన క్రేజ్ తెచ్చుకున్న ఈ బ్యూటీ ప్రస్తుతం సోషల్ మీడియాలో సందడి చేస్తుంది. తెలంగాణలోని వికారాబాద్ జిల్లాకు చెందిన ఒక సాధారణ రైతు కుటుంబంలో జన్మించిన రతికా రోజ్.. చిన్నతనం నుంచే నటనపై ఉన్న మక్కువతో ఇండస్ట్రీలోకి అడుగుపెట్టింది. హైదరాబాద్‌లోని మల్లారెడ్డి కాలేజీలో బీటెక్ పూర్తి చేసిన ఆమె, మోడలింగ్ రంగంలోకి ప్రవేశించి తన ప్రతిభను నిరూపించుకుంది. ఆ తర్వాత బుల్లితెరపై కొన్ని అవకాశాలు దక్కించుకుంటూ, క్రమంగా సినిమా రంగం వైపు అడుగులు వేసింది.2020లో విడుదలైన బొమ్మ అదిరింది సినిమాతో రతిక సిల్వర్ స్క్రీన్ ప్రయాణం ప్రారంభమైంది. షకలక శంకర్ హీరోగా నటించిన ఈ చిత్రంలో ఆమె హీరోయిన్ గా నటించి ప్రేక్షకులను మెప్పించింది. ఆ తర్వాత బెల్లంకొండ సాయి శ్రీనివాస్ హీరోగా వచ్చిన 'నేను స్టూడెంట్ సర్!' చిత్రంలో లేడీ పోలీస్ ఆఫీసర్ పాత్రలో కీలకమైన రోల్ పోషించి అందరి దృష్టిని ఆకర్షించింది. సినిమాలతో కెరీర్ సాగుతున్న తరుణంలోనే బిగ్‌బాస్ తెలుగు సీజన్ 7లో కంటెస్టెంట్‌గా ఎంట్రీ ఇచ్చి సంచలనం సృష్టించింది రతికా రోజ్. హౌస్‌లో ఆమె ఆటతీరు, తోటి కంటెస్టెంట్లతో జరిగిన వివాదాలు, ఎమోషనల్ మూమెంట్స్ తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. ఈ షో ద్వారా ఆమెకు పాపులారిటీ విపరీతంగా పెరిగినప్పటికీ, అదే స్థాయిలో విమర్శలు, ట్రోల్స్‌ను కూడా ఎదుర్కొవాల్సి వచ్చింది. ఏదేమైనా తెలుగు రాష్ట్రాల్లోని టెలివిజన్ ప్రేక్షకులకు ఈ బ్యూటీ సుపరిచితురాలైంది.బిగ్‌బాస్ తర్వాత ఆమెకు వెండితెరపై ఆశించిన స్థాయిలో అవకాశాలు తగ్గాయనే చెప్పాలి. సోషల్ మీడియాలో మాత్రం ఆమె ఎప్పుడూ ట్రెండింగ్‌లోనే ఉంటుంది. ఇన్‌స్టాగ్రామ్‌లో ఫుల్ యాక్టివ్‌గా ఉంటూ రకరకాల ట్రెండీ వేర్స్, మోడరన్ అండ్ గ్లామరస్ ఫొటోషూట్లతో నెటిజన్లను విపరీతంగా ఆకట్టుకుంటుంది. ఆమె షేర్ చేసే కొత్త లుక్స్ క్షణాల్లో వైరల్ అవుతుంటాయి. మరి రాబోయే రోజుల్లో రతికా రోజ్ ఎలాంటి క్రేజీ ప్రాజెక్టులతో ప్రేక్షకుల ముందుకు వస్తుందో వేచి చూడాల్సిందే.!



## అతడు లేకపోతే నేను ఇండస్ట్రీకి వచ్చేవాడినే కాదు.. హీరో సుమన్ ఎమోషనల్ కామెంట్స్

తెలుగు చలనచిత్ర పరిశ్రమలో 80వ దశకంలో యాక్షన్, రొమాంటిక్ హీరోగా విపరీతమైన క్రేజ్ సంపాదించుకున్న నటుడు సుమన్. తనదైన గ్లామర్, కరాటే విద్యతో ఎంతోమంది అభిమానులను సొంతం చేసుకున్న సుమన్ ఓ ఇంటర్వ్యూలో తన తొలి నాటి సినీ జ్ఞాపకాలను, ఎదుర్కొన్న సవాళ్లను పంచుకున్నారు. సినిమా ఇండస్ట్రీలోకి తన ఎంట్రీకి కారణమైన కార్ మెకానిక్ కిట్టుని సుమన్ ఎప్పటికీ మర్చిపోలేనని తెలిపారు. కిట్టు గారి సహాయం వల్లే తాను సినీ రంగానికి పరిచయమయ్యానని అన్నారు. కిట్టు సినిమా ప్రపంచంలోనే ఉంటూ సినీ ప్రముఖులకు కార్ ట్రావెల్స్ సేవలు, స్థలాల కొనుగోళ్లలో సహాయం చేసేవారని చెప్పారు. సుమన్ కెరీర్ ప్రారంభంలో ఆయన ఎంతో తోడ్పడ్డారు. అయితే, కిట్టు చనిపోయిన తర్వాతే ఆయన ఫ్యామిలీ నేపథ్యం గురించి తెలిసిందని, సుమన్ ఎప్పుడూ ఇతరుల పర్సనల్ విషయాల్లో జోక్యం చేసుకోనని స్పష్టం చేశారు.తనకు మొదట్లో నటన, డ్యాన్స్ తెలియవని, కేవలం కరాటే బ్లాక్ బెల్ట్ ఉన్న ఏకైక అర్హతతో ఇండస్ట్రీలోకి వచ్చానని సుమన్ వెల్లడించారు. ప్రొడ్యూసర్, డైరెక్టర్ టి.ఆర్. రామన్న గారు తన కరాటే నైపుణ్యాన్ని చూసి అవకాశం ఇచ్చారని తెలిపారు. అయితే, సినిమా షూటింగ్‌లలో కెమెరాకు ఓవర్‌లాప్ చేస్తూ నిజంగా కొట్టకుండా ఫైట్ చేసే టెక్నిక్ మొదట్లో సుమన్‌కు తెలియకపోవడంతో, తొలి సినిమా ఫైట్ సీన్‌లో ఓ ఫైటర్‌కు పంచ్ గట్టిగా తగిలి రెండు మూడు పళ్లు ఎగిరిపోయాయని సరదాగా గుర్తు చేసుకున్నారు. ఉల్టాగా తానే నిజమైన ఎక్స్‌ప్రెషన్స్ కోసం ఫైటర్లను గట్టిగా కొట్టమని కోరేవాడినని, ఆ తర్వాతే రీల్ ఫైట్ మెళకువలు నేర్చుకున్నానని చెప్పారు.తెలుగులో భానుచందర్ ద్వారా తమ్మారెడ్డి భరద్వాజ పరిచయం అయ్యారని, 'ఇద్దరి కిలాడీలు' సినిమా ఆలస్యం కావడంతో రేలంగి నరసింహారావు దర్శకత్వంలో వచ్చిన 'తరంగిణి' సుమన్ తొలి తెలుగు చిత్రంగా విడుదలైందని తెలిపారు. కేవలం 18 రోజుల్లో షూటింగ్ పూర్తి చేసుకున్న 'తరంగిణి' ఏకంగా ఒక సంవత్సరం పాటు థియేటర్లలో ఆడి సంచలనం సృష్టించిందని చెప్పారు. ఇక 1984 కాలంలో ఇతర యువ హీరోలతో పోలిస్తే అత్యధిక రెమ్యునరేషన్ అందుకున్నారనే ప్రచారంపై స్పందిస్తూ, తాను ఎప్పుడూ డబ్బును చూసి సినిమాలు చేయలేదని, కథ, క్యారెక్టర్ బాగుంటేనే ఒప్పుకునేవాడినని తెలిపారు. మార్కెట్ పెరిగినప్పుడు రెమ్యునరేషన్ ఆటోమేటిక్‌గా వస్తుందని సుమన్ వివరించారు.



## ఏం సినిమా రా నాయనా.100 కోట్లతో బాక్సాఫీస్ సెన్సేషన్.

భారతీయ చలనచిత్ర పరిశ్రమలో పెద్ద హీరోల సినిమాలు, వందల కోట్ల భారీ బడ్జెట్ చిత్రాలు మాత్రమే రికార్డులు సృష్టిస్తాయనే అపోహను ఎప్పుడూ కొన్ని చిన్న సినిమాలు పటాపంచలు చేస్తుంటాయి. కంటెంట్ బాగుంటే ప్రేక్షకులు చిన్న సినిమా పెద్ద సినిమా అనే తేడా చూడకుండా బ్రహ్మరథం పడతారు అనడానికి కన్నడ చిత్ర పరిశ్రమ నుంచి వచ్చిన ఒక సరికొత్త చిత్రం అద్దం పడుతోంది. ఎటువంటి భారీ అంచనాలు లేకుండా, కేవలం రూ. 2.5 కోట్ల ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద ఈ స్థాయికి చేరుకోవడం అంత సులభంగా జరగలేదు. సినిమా నిర్మాణం సమయంలో దర్శకుడు, నిర్మాతలు పడిన కష్టాలు అన్నీ ఇన్నీ కావు. ఆర్థిక ఇబ్బందులు తారస్థాయికి చేరినప్పుడు సినిమా పూర్తి చేయడం కోసమే ఏకంగా కుటుంబ సభ్యుల ఆభరణాలను తాకట్టు పెట్టాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. ఇక విడుదలకు ముందు థియేటర్లు దొరక్క, పెద్దగా ప్రమోషన్స్ చేయడానికి కూడా బడ్జెట్ లేక మేకర్స్ తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద ఈ స్థాయికి చేరుకోవడం అంత సులభంగా జరగలేదు. సినిమా నిర్మాణం సమయంలో దర్శకుడు, నిర్మాతలు పడిన కష్టాలు అన్నీ ఇన్నీ కావు. ఆర్థిక ఇబ్బందులు తారస్థాయికి చేరినప్పుడు సినిమా పూర్తి చేయడం కోసమే ఏకంగా కుటుంబ సభ్యుల ఆభరణాలను తాకట్టు పెట్టాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. ఇక విడుదలకు ముందు థియేటర్లు దొరక్క, పెద్దగా ప్రమోషన్స్ చేయడానికి కూడా బడ్జెట్ లేక మేకర్స్ తీవ్ర ఇబ్బందులు పడ్డారు.తొలి రోజు కేవలం కొన్ని థియేటర్లలోనే విడుదలైన ఈ చిత్రం, ప్రేక్షకులకు రీచ్ కావడం కోసం వినూత్న రీతిలో వివాహ ఆహ్వాన పత్రికల మాదిరిగా కరపత్రాలు పంచుతూ ప్రజలను సినిమా చూడమని కోరాల్సిన దుస్థితి ఏర్పడింది. అయితే సినిమా విడుదలైన మొదటి ఆట నుంచే మౌత్ టాక్  అద్భుతంగా పనిచేసింది. ప్రేక్షకులు సినిమాకు బ్రహ్మరథం పట్టడంతో క్రమక్రంగా షోల సంఖ్య పెరుగుతూ వచ్చింది. చిన్న సినిమాగా వచ్చి ఊహించని విధంగా కలెక్షన్ల సునామీ సృష్టించిన ఈ చిత్రం, బాక్సాఫీస్ వద్ద ఏకంగా రూ. 100 కోట్లకు పైగా ప్రపంచవ్యాప్త వసూళ్లను సాధించి అందరినీ విస్మయానికి గురిచేసింది.

## ఎట్టకేలకు విడుదలకు సిద్ధమైన వెంకీ




త్రివిక్రమ్ మూవీ.. కొత్త రిలీజ్ డేట్ ఇదే

టాలీవుడ్‌లో విక్టరీ వెంకటేష్‌కు ఉన్న క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ సినిమాలతో ప్రేక్షకులను అలరించడంలో ఆయనది ప్రత్యేకమైన శైలి. మరోవైపు, తనదైన మాటలు, కథాకథనం, వినోదంతో ప్రేక్షకులను ఆకట్టుకునే దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్. ఈ ఇద్దరి కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న తాజా చిత్రం 'ఆదర్శ కుటుంబం: హౌస్ నెం. 47' కోసం సినీ అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. పలుమార్లు వాయిదా పడిన ఈ సినిమా ఎట్టకేలకు అక్టోబర్ 30న ప్రేక్షకుల ముందుకు రానుంది. తాజాగా ఈ సినిమా రిలీజ్ డేట్ ను వెంకటేష్ సోషల్ మీడియా వేదికగా అనౌన్స్ చేశారు. వెంకటేష్, త్రివిక్రమ్ కాంబినేషన్‌లో వస్తున్న ఈ సినిమాపై మొదటి నుంచే మంచి అంచనాలు నెలకొన్నాయి. తొలుత ఈ చిత్రాన్ని అక్టోబర్ 2న విడుదల చేయాలని మేకర్స్ భావించారు. ఆ తర్వాత అక్టోబర్ 9కు వాయిదా వేశారు. అయితే అనుకున్న సమయానికి సినిమా థియేటర్లలోకి రాకపోవడంతో అభిమానులు నిరాశకు గురయ్యారు.సినిమాకు సంబందించిన కొన్ని పనులు , టెక్నికల్ వర్క్ సంబంధించిన అంశాల కారణంగా విడుదలను మరోసారి వాయిదా వేశారు. ఫైనల్ గా ఈ సినిమాను అక్టోబర్ 30న విడుదల చేసేందుకు చిత్రబృందం సిద్ధమైంది. వరుస వాయిదాలతో ఎదురుచూస్తున్న అభిమానులకు ఈ వార్త ఊరటనిస్తోంది. వెంకటేష్, త్రివిక్రమ్ గతంలో రచయితగా వచ్చిన సినిమాలు ప్రేక్షకులను అలరించినప్పటికీ, దర్శకుడిగా త్రివిక్రమ్‌తో వెంకటేష్ చేస్తున్న ఈ చిత్రం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. కుటుంబ కథలు, వినోదాత్మక సన్నివేశాలు, భావోద్వేగాలను తెరపై అద్భుతంగా చూపించడంలో వెంకటేష్‌కు మంచి పేరుంది. త్రివిక్రమ్ తనదైన సంభాషణలు, కథనంతో ఈ సినిమాను ఎలా తీర్చిదిద్దారనే ఆసక్తి అభిమానుల్లో నెలకొంది.



## అడియన్స్ అనుకున్నదే జరిగింది.. బిగ్ బాస్?లో డబుల్ ఎలిమినేషన్

తెలుగు బుల్లితెరపై అత్యంత ఆదరణ పొందిన రియాలిటీ షో 'బిగ్‌బాస్ తెలుగు 10' రోజురోజుకీ ఉత్కంఠభరితంగా మారుతోంది. కింగ్ నాగార్జున వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్న ఈ షోలో ప్రతీ వారం ఊహించని మలుపులు, ట్విస్టులు ప్రేక్షకులను కట్టిపడేస్తున్నాయి. కాగా, 7వ వారానికి సంబంధించి బిగ్‌బాస్ హౌస్‌లో అత్యంత అనూహ్యమైన పరిణామాలు చోటు చేసుకున్నాయి. అయితే ఈ వారం ఏకంగా 'డబుల్ ఎలిమినేషన్' జరిగి నలుగురికీ పెద్ద షాక్ ఇచ్చిందని తెలుస్తోంది. ఈ వారం నామినేట్ అయినవారిలో త్రిగుణ్, సింగర్ ఝాన్సీ, రామకృష్ణ, శ్వేత, టెంపర్ వంశీ, దక్షి, శివకుమార్, నీతూ నటరాజ్ అయ్యారు. ఈ వారం జరిగిన ఓటింగ్‌లో రోహిత్, త్రిగుణ్, అమన్, రామకృష్ణ అత్యధిక ఓటింగ్‌ను సాధించి సేఫ్ జోన్‌లో నిలిచారు. అయితే చివరి స్థానాల్లో నీతూ నటరాజ్, శివకుమార్, దక్షి గుత్తికొండ నిలవడంతో ఎలిమినేషన్ కత్తి వారిపైనే వేలాడింది.అయితే ఇప్పటికే దక్షి ఎలిమినేట్ అయ్యింది. ఇందుకు సంబంధించిన ప్రోమోను సైతం మేకర్స్ రిలీజ్ చేశారు. ఇక ఇప్పుడు నెట్టింట వినిపిస్తున్న టాక్ ప్రకారం ఈ వారం మరో ఎలిమినేషన్ ఉండనున్నట్లు తెలుస్తోంది. అయితే అడియన్స్ ఓటింగ్ కాదు.. ఈసారి హౌస్మేట్స్ నిర్ణయం ప్రకారం కంటెస్టెంట్ బయటకు రానున్నట్లు తెలుస్తోంది. వీకెండ్ ఎపిసోడ్‌లో హోస్ట్ నాగార్జున కంటెస్టెంట్ల ఆటతీరుపై, వారి ప్రవర్తనపై తీవ్రంగా మండిపడ్డారు. ముఖ్యంగా త్రిగుణ్, రోహిత్‌ల ప్రవర్తనతో పాటు షాలిని వ్యవహరించిన తీరుపై నాగ్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఓ దశలో నాగార్జున హెచ్చరించిన తీరుతో షాలిని హౌస్ నుంచి బయటకు వెళ్ళిపోతానని చెప్పడం,



## ఆరోవారం ఓటింగ్‌లో దుమ్మురేపుతోన్న రోహిత్.. డేంజర్ జోన్‌లో ఆ ఇద్దరు..

బిగ్ బాస్ ఇంట్లో మూడో వారం కెప్టెన్సీ కంటెండర్ టాస్కులు ఆసక్తికరంగా సాగుతున్నాయి. కంటెస్టెంట్ల మధ్య పోటీ, గొడవలు, భావోద్వేగాలు ఒకవైపు కొనసాగుతుండగా.. మరోవైపు ఇంటి సభ్యుల ఆటతీరుపై బయట ప్రేక్షకుల్లో ఉన్న అభిప్రాయాలను బిగ్ బాస్ స్క్రీన్‌పై చూపించడం హాట్ టాపిక్‌గా మారింది. ముఖ్యంగా షాలినీ, రాం ప్రసాద్, త్రిగుణ్, వర్షిణి, సుధీర్‌లపై వచ్చిన కామెంట్లు ఇంట్లో చర్చకు దారితీశాయి. కెప్టెన్సీ కంటెండర్ టాస్కుల్లో భాగంగా రెండు బజర్‌లను ముందుగా ఎవరు టచ్ చేశారనే దానిపై నరేష్, వంశీ మధ్య వివాదం తలెత్తింది. ఈ విషయాన్ని తేల్చే బాధ్యత త్రిగుణ్‌పై పడింది. మొదట నరేష్ ముందుగా బజర్ పట్టుకున్నాడని చెప్పిన త్రిగుణ్.. ఆ తర్వాత తన నిర్ణయాన్ని మార్చుకున్నాడు. చివరకు వంశీనే ముందుగా బజర్ టచ్ చేశాడని ప్రకటించాడు. ఒకవేళ తన నిర్ణయం తప్పయితే దానికి తానే బాధ్యత వహించి పనిష్మెంట్ తీసుకుంటానని త్రిగుణ్ చెప్పడం ఆసక్తికరంగా మారింది.

మరో టాస్క్‌లో వంశీ, ఝాన్సీ పోటీ పడగా.. ఝాన్సీ విజయం సాధించింది. దీంతో ఆమెకు కెప్టెన్సీ కంటెండర్‌గా నిలిచే అవకాశం రావడంతో పాటు ఫ్యామిలీ ఫోటోను పొందే ఛాన్స్ కూడా దక్కింది. అయితే తనకు లభించిన ఆప్షన్స్‌లో నరేష్‌కు సంబంధించిన లెటర్‌ను ఎంచుకున్న ఝాన్సీ.. దాన్ని ముక్కలు చేయడంతో నరేష్‌కు టెన్షన్ మొదలైంది. తర్వాత కంటెస్టెంట్లకు కాస్త రిలీఫ్ ఇచ్చేలా గార్డెన్ ఏరియాలోకి బిగ్ బాస్ భారీగా ఫుడ్ పంపించాడు. ఇంటి సభ్యులంతా కలిసి ఫుడ్‌ను ఎంజాయ్ చేశారు. కానీ ఆ ఆనందం

Printed Published and Owned by Godishala Somaiah Published from H.No 15-76 (V&M)Medipally,(Dist) Medchal Malkajgiri - 500098. Printed at Sree Sesha Sai Enterprises,Plot no 19, IDA Balanagar, Hyderabad Editor: Godishala Somaiah,email: nhnews24@gmail.com ,ph : 9912580066 RNI APTEL/2012/45237